


RNI : APBIL/2023/86665

రాయల్ జర్నలిజం

నిజానికి రాయల్ స్వరం

ద్విభాషా దినపత్రిక

ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 142 | బుధవారం 28 - 1 - 2026 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 142 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 28 WEDNESDAY January 2026 PAGES : 8 Rs :2-00

# మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీలో మార్పులు రావాలి: నారా లోకేశ్

- టీడీపీ బలం, బలగం కార్యకర్తలేనన్న నారా లోకేశ్
- గ్రామ స్థాయి కార్యకర్త పొలిట్‌బ్యూరో వరకు ఎదగాలని ఆకాంక్ష
- పార్టీ పదవులకు టర్మ్ లిమిట్ ఉండాలని ప్రతిపాదన
- పెన్షన్లకే ఏటా రూ.30 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామన్న మంత్రి



అమరావతి: మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీలోనూ మార్పులు రావాలని, గ్రామ స్థాయి పార్టీ అధ్యక్షుడు పొలిట్?బ్యూరో స్థాయి వరకు ఎదిగేలా సంస్కరణలు చేపట్టాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ అన్నారు. పార్టీకి కార్యకర్తలే బలం, బలగం అని, వారి త్యాగాల పునాదులపైనే తెలుగుదేశం పార్టీ నిలబడి ఉందని స్పష్టం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నూతనంగా నియమితులైన 25 పార్లమెంట్ నియోజకవర్గాల కమిటీల కోసం ఏర్పాటు చేసిన వర్క్?షాప్?ను ఆయన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లోకేశ్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

**తెలుగుదేశం పార్టీ బలం, బలగం కార్యకర్తలు**

దేశంలో ఏ ప్రాంతీయ పార్టీకి లేని బలమైన కార్యకర్తల వ్యవస్థ ఒక్క తెలుగుదేశానికే సొంతమని లోకేశ్ అన్నారు. "స్వర్గీయ ఎన్టీఆర్ ఏ ముహూర్తంలో పార్టీ స్థాపించారో కానీ, మన బలం, బలగం మన కార్యకర్తలే. పుంగనూరులో నామినేషన్ పత్రాలు లాక్కున్నప్పుడు మీసాలు మెలేసిన అంజిరెడ్డి తాత, మాచర్లలో రక్తమోడుతున్నా పోలింగ్ బూత్?లో నిలబడిన మంజుల, విజయవాడలో కంటిచూపు కోల్పోయినా జై టీడీపీ అన్న చెన్నుపాటి గాంధీ, మెడపై కత్తిపెట్టినా జై చంద్రబాబు అని ప్రాణాలు విడిచిన తోట చంద్రయ్య వంటి కార్యకర్తలే నాకు స్ఫూర్తి" అని ఆయన ఉద్వేగంగా ప్రసంగించారు.

**దేశంలో అభివృద్ధి, సంక్షేమానికి బ్రాండ్ అంబాసిడర్ సీబీఎన్**

దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసిందే టీడీపీ అని లోకేశ్ గుర్తుచేశారు. "1983లోనే రూ.2కే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, మహిళలకు ఆస్తి హక్కు వంటివి ఎన్టీఆర్ తెచ్చారు. ఆయన స్ఫూర్తితో సంక్షేమం, అభివృద్ధిని జోడెద్దుల బండిలా చంద్రబాబు ముందుకు నడిపిస్తున్నారు. దేశంలో అభివృద్ధి, సంక్షేమానికి బ్రాండ్ అంబాసిడర్ ఆయనే. 75 ఏళ్ల వయసులో కూడా ఆయనలో ముగ్గురు 25 ఏళ్ల యువకులు ఉన్నారు. నిత్యం ప్రజల గురించే ఆలోచిస్తారు" అని కొనియాడారు.

**కల్తీ నెయ్యి, కోడికత్తి, కల్తీ మద్యానికి బ్రాండ్ అంబాసిడర్లు టీం 11**

చంద్రబాబు ముందుచూపు వల్లే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయని లోకేశ్ తెలిపారు. 1995లో ఐటీ గురించి మాట్లాడితే ఎగతాళి చేశారని, కానీ నేడు సైబరాబాద్ వల్లే లక్షలాది కుటుంబాలు బాగుపడ్డాయని అన్నారు. "మన నాయకుడు అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ అయితే, కల్తీ నెయ్యి, కోడికత్తి, కల్తీ మద్యానికి 'టీం 11' బ్రాండ్ అంబాసిడర్లు" అంటూ గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఆర్సెలార్ మిట్టల్, గూగుల్ వంటి సంస్థలు ఏపీకి రావడానికి చంద్రబాబుపై ఉన్న నమ్మకమే కారణమన్నారు.

**ఒక్క పెన్షన్ లకే ఏడాదికి రూ.30వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం**

ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటున్నామని లోకేశ్ తెలిపారు. "దేశంలో ఎక్కడా లేనివిధంగా రూ.4 వేల పెన్షన్ ఇస్తున్నాం. వికలాంగులకు రూ.6 వేలు, మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేలు అందిస్తున్నాం. ఒక్క పెన్షన్లకే ఏడాదికి రూ.30 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, 150 రోజుల్లో 16 వేల డీఎస్సీ పోస్టుల భర్తీ వంటివి పూర్తిచేశాం" అని వివరించారు.

**చేసిన పనులు చెప్పుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది**

ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ నేతలపై ఉందని లోకేశ్ సూచించారు. "మనం పనులు చేయడం ఎంత ముఖ్యమో, చేసిన పనులను చెప్పుకోవడం కూడా అంతే ముఖ్యం. పెన్షన్ చరిత్రను ప్రజలకు వివరించాలి. రూ.200 ఉన్న పెన్షన్?ను మనమే రూ.2 వేలు చేసి, ఇప్పుడు రూ.4 వేలకు పెంచామని స్పష్టంగా చెప్పాలి" అని ఆయన పిలుపునిచ్చారు.

**రాజకీయాల్లో యువతను ప్రోత్సహించాల్సిన బాధ్యత మనపై ఉంది**

మహానాడులో తీర్మానించిన 'ఆరు శాసనాలను' పార్టీ నాయకులు తప్పనిసరిగా పాటించాలని లోకేశ్ ఆదేశించారు. కార్యకర్తలకే పెద్దపీట వేయాలని, యువతను రాజకీయాల్లోకి ప్రోత్సహించాలని, సామాజిక న్యాయం పాటించాలని, మహిళలను గౌరవించాలని సూచించారు. అన్నదాతకు అండగా నిలుస్తూ, తెలుగుజాతి కీర్తిని విశ్వవ్యాప్తం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన పార్టీ శ్రేణులకు ఉద్బోధించారు.

# సంతోష్ రావుపై కవిత సంచలన ఆరోపణలు



హైదరాబాద్:బీఆర్ఎస్ మాజీ ఎంపీ సంతోష్ రావుపై జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి సంతోష్ గూఢచారి అని, ఉద్యమకారులను కేసీఆర్ కు దూరం చేశాడని ఆరోపించారు. గద్దర్ లాంటి ఉద్యమకారులు ప్రగతిభవన్ బయట పడిగాపులు కాయడానికి కారణం సంతోష్ రావు అంటూ ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సంతోష్ రావును సిట్ విచారణకు పిలవడంపై కవిత స్పందించారు.విచారణ సంగతేమో కానీ ఈ కేసులో ఆయనకు శిక్ష పడుతుందనే నమ్మకం లేదని చెప్పారు. ఏం జరుగుతుందో వేచి చూడాల్సిందేనని అన్నారు. ఇటీవల గంజాయి స్మగ్లర్లు దాడి చేయడంతో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కానిస్టేబుల్ సౌమ్యను మంగళవారం కవిత పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మాజీ ఎంపీ, కేసీఆర్ సన్నిహితుడు సంతోష్ రావుపై తీవ్ర ఆరోపణలు చేశారు.

# రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన కేటీఆర్

**సింగరేణి బొగ్గు కుంభకోణంపై సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్**

**కుంభకోణాన్ని ఆధారాలతో బయటపెట్టడంతో కాంగ్రెస్‌లో వణుకు ప్రారంభమైందన్న కేటీఆర్**

**సింగరేణి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్**



హైదరాబాద్: సింగరేణి బొగ్గు కుంభకోణంపై సీబీఐతో విచారణ జరిపించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిసి విజ్ఞప్తి చేశారు. కేటీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందం ఈరోజు గవర్నర్?ను కలిసి సింగరేణిలో బొగ్గు కుంభకోణం జరిగిందని, దీనిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసింది. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.సింగరేణిలో దోపిడీ అంశంపై గవర్నర్?కు వినతిపత్రం ఇచ్చామని, ఆధారాలతో బయటపెట్టినప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీలో వణుకు మొదలైందని అన్నారు. కుంభకోణాన్ని బహిర్గతం చేశాక అధికార పార్టీ గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయని అన్నారు. అందుకే ప్రజల దృష్టిని మరల్చేందుకు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని తెరపైకి తీసుకువచ్చారని ఆరోపించారు. ఫుట్?బాల్ ఆటకు రూ.10 కోట్ల సింగరేణి నిధులు దుర్వినియోగం చేశారని ఆరోపించారు. సీఎం అంటే కోల్ మాఫియా నాయకుడిగా సింగరేణి కార్మికులు భావించే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. సింగరేణి టెండర్లలో పారదర్శకత లేదని అన్నారు. సింగరేణి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో కీలక వ్యక్తి సృజన్ రెడ్డి ముఖ్యమంత్రికి బావమరిదేనా, కాదా స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. సింగరేణి కుంభకోణాన్ని అడ్డుకోవాలని గవర్నర్?ను కోరినట్లు చెప్పారు.రేవంత్ రెడ్డి సోదరులకు ఇదివరకే దోచుకున్నది సరిపోక, హిల్ట్ పాలసీ పేరుతో హైదరాబాద్?లోని పారిశ్రామిక వాడల్లోని రూ.5 లక్షల కోట్ల విలువైన 9,200 ఎకరాల భూములను కొల్లగొట్టే ప్రయత్నం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి కుంభకోణం, హిల్ట్ పాలసీ వంటి ప్రజాధానాన్ని కొల్లగొట్టే ప్రయత్నాలను అడ్డుకోవాలని గవర్నర్?ను కోరామని అన్నారు.

# తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే అసలైన బలం : ఎమ్మెల్యే ఏలూరి

**పార్టీ బలోపేతానికి పటిష్టమైన వ్యవస్థ అవసరం: యువగళం ఏపీ రాజకీయాల్లో గేమ్ చేంజర్‌గా నిలిచింది**



రాయల్ జర్నలిజం (మంగళగిరి) జనవరి 27 : తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే అసలైన బలమని, క్రమశిక్షణతో అంకితభావంతో పనిచేసే కార్యకర్తలే పార్టీకి ప్రాణమని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు స్పష్టం చేశారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన పార్టీ పార్లమెంట్ కమిటీ శిక్షణా తరగతుల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఏలూరి మాట్లాడుతూ, పార్టీ మరింత బలోపేతం కావాలంటే జిల్లా స్థాయి నుంచే పటిష్టమైన వ్యవస్థను నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పార్టీకి సైన్యాధిపతుల్లాంటివారని పేర్కొంటూ, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని సూచించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎప్పుడూ ప్రజల మధ్యే ఉండాలని, ప్రజల సమస్యలే పార్టీ అజెండాగా ఉండాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల జీవన ప్రమాణాలను గణనీయంగా మెరుగుపరుస్తున్నాయని ఆయన తెలిపారు. గత ఐదేళ్ల అస్తవ్యస్త పాలన కారణంగా రహదారులు, మౌలిక వసతులు సరిగా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఆ తప్పిదాల ఫలితంగానే నేడు కొన్ని సమస్యలు కొనసాగుతున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమర్థవంతమైన నాయకత్వంలో ఆ సమస్యలను క్రమంగా పరిష్కరిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నామని స్పష్టం చేశారు. ప్రస్తుత ఆర్థిక సంక్షోభ పరిస్థితుల్లో అనుభవజ్ఞుడైన నాయకుడు చంద్రబాబు నాయుడే రాష్ట్రానికి అత్యంత అవసరమని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమాలను సమతుల్యం చేస్తూ స్పష్టమైన దృష్టితో పాలన సాగిస్తున్నారని ప్రశంసించారు. రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టే శక్తి ఆయన నాయకత్వానికే ఉందని ప్రజలు విశ్వసిస్తున్నారని అన్నారు. మంత్రి నారా లోకేష్ పనితీరు ప్రజల్లో విశేష ఆదరణ పొందుతోందని తెలిపారు. యువ నాయకుడిగా ఆధునిక ఆలోచనలతో ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధ్యతాయుతంగా పనిచేస్తున్నారని కొనియాడారు. పార్టీ బలోపేతంలోనే కాకుండా, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల వరకు తీసుకెళ్లడంలో లోకేష్ కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. యువగళం పాదయాత్రకు మూడేళ్లు పూర్తైన సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే ఏలూరి పాల్గొన్నారు. యువగళం పాదయాత్ర ఏపీ రాజకీయాల్లో గేమ్?చేంజర్?గా నిలిచిందని పేర్కొంటూ, ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ ప్రజాచైతన్యమే లక్ష్యంగా ఈ పాదయాత్ర సాగిందని గుర్తు చేశారు. 2023 జనవరి 27న కుప్పం నియోజకవర్గంలోని వరదరాజస్వామి సన్నిధిలో ప్రారంభమైన యువగళం పాదయాత్ర 11 ఉమ్మడి జిల్లాల్లో 97 అసెంబ్లీ నియోజకవర్గాలు, 232 మండలాలు, మున్సిపాలిటీలు, 2,097 గ్రామాల మీదుగా 226 రోజుల పాటు 3,132 కిలోమీటర్లు కొనసాగిందని వివరించారు. సోషల్ మీడియా, ప్రత్యక్ష కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు విస్తృతంగా చేరవేయాలని ఎమ్మెల్యే ఏలూరి సూచించారు. 2029 ఎన్నికలను లక్ష్యంగా పెట్టుకొని ప్రతి బూత్?ను బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో



టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సహా పలువురు పార్టీ నేతలు, జిల్లా అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# వేటపాలెం లైబ్రరీని సందర్శించిన ప్రొ. కె. నాగేశ్వర్




రాయల్ జర్నలిజం (వేటపాలెం), జనవరి 27: వేటపాలెంలో గల ప్రసిద్ధ గ్రంథాలయం సారస్వతి నికేతనం గ్రంథాలయాన్ని ప్రముఖ రాజకీయ, సమాజిక విశ్లేషకులు ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా లైబ్రరీలోని పాతతరం పుస్తకాలు, పత్రికలు, గాంధీజీ చేతికర్ర తదితరాలను పరిశీలించారు. ఆయన లైబ్రరీకి విచ్చేసిన సందర్భంగా వేటపాలెం పట్టభద్రుల సంఘం ప్రతినిధులు కలిసి ఆత్మీయతను తెలియజేసి సంఘ కార్యక్రమాలను తెలియజేసి వేటపాలెం విశిష్టతలను తెలియజేసి ఉమ్మడి రాష్ట్రంలో, తెలంగాణలో అనేక మార్పులకు మార్గదర్శిగా ఆయన చేస్తున్న కృషికి అభినందించి సత్కరించారు. కార్యక్రమంలో పట్టభద్రుల సంఘం అధ్యక్షులు వెంకట సుబ్బారావు, సభ్యులు, లైబ్రేరియన్ శ్రీవల్లి పాల్గొన్నారు.

# కలెక్టరేట్ వద్ద ధర్నాకు దిగిన నాగండ్ల గ్రామ ప్రజలు



రాయల్ జర్నలిజం (పర్చూరు), జనవరి 27:యాదవ సామాజిక వర్గానికి చెందిన వారిపై కమ్మ సామాజిక వర్గానికి చెందినవారు చేసిన దాడిలో యాదవ సామాజిక వర్గానికి చెందిన సింగయ్య తల పగలగొట్టారని మరి కొంతమందికి తీవ్ర గాయాలయ్యాయని ఎవరు కూడా తమకు తగిన న్యాయం చేయటం లేదని బాపట్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా కార్యక్రమం చేపట్టారు. పర్చూరు నియోజకవర్గం నాగండ్ల గ్రామానికి చెందినటువంటి యాదవ సామాజిక వర్గం వారు ఈనెల 17వ తేదీన గ్రామంలో చెన్నకేశవ స్వామి దేవస్థానంలో పూజలు చేసే వ్యవహారంలో యాదవ సామాజిక వర్గానికి కమ్మసావమాజిక వర్గానికి మధ్య ఘర్షణలు జరిగాయి. ఈ ఘర్షణలో కమ్మ సామాజిక వర్గం వారు యాదవ సామాజిక వర్గం వారిపై మహిళలు చిన్నపిల్లలని కూడా చూడకుండా ఇళ్ళ మీద పడి దాడి చేశారని వారు ఆరోపించారు. సింగయ్య తల పగలగొట్టారని, మరి కొంతమంది పై దాడి చేశారని ఇంకొల్లు పట్టణ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేస్తే 324 సెక్షన్ కింద కేసు నమోదు చేశారని తగిన న్యాయం చేయటం లేదని బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ దాడిలో సుమారు 50 మందికి పైకి కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారు దాడి చేశారని, వారందరపై 307 సెక్షన్ కింద కేసు నమోదు చేసి నిందితులకు తగిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వరరావు కలిసి వినతిపత్రం అందజేస్తానికి వచ్చామని తెలిపారు. కానీ కొంతమంది రాజకీయ నాయకుల ఒత్తిడి వల్ల ఎస్పీని కలవకుండా చేసి ఏఎస్పీని కలిసే విధంగా చేసి తూతూ మంత్రంగా న్యాయం చేస్తామని చెప్పడం ఏమాత్రం సమంజసం కాదన్నారు. తమకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని నింది తులకు కఠిన శిక్ష పడే వరకు ఎంతవరకైనా వెళ్లడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

# యద్దనపూడి మండలాన్ని ఆదర్శంగా తీసుకొని మండలాధికారులు పనిచేయాలి.... కలెక్టర్



రాయల్ జర్నలిజం (బాపట్ల),జనవరి 27 : పంచాయతీ సేవల పై ప్రజా సానుకూలత వంద శాతం సాదించుటకు యం పి డి ఓ లు,పంచాయతీ సెక్రటరీలు,ఏ. పి యం లు సమన్వయం తో పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. మంగళవారం సాయంత్రం స్థానిక జిల్లా కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ నుంచి ప్రజా సానుకూలత,స్వచ్ఛ్ భారత్ మిషన్,ఓ డి ఎఫ్, అన్నా క్యాంటీన్, శానిటేషన్, ఇంటింటి నుండి చెత్త సేకరణ వంటి అంశాలపై జిల్లా పంచాయతీ రాజ్. గ్రామీణ నీటి సరఫరా, సాంఘిక సంక్షేమ శాఖ , గిరిజన సంక్షేమ, డిఎల్పిఓస్, డి ఈ ఈ ఆర్డబ్ల్యూఎస్, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు ఏపీఓ లు,ఏ పి యం,పంచాయతీ సెక్రటిరీ లతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 19 శాఖల ద్వారా ప్రజలకు అందుతున్న పంచాయతీ సేవల పై ప్రజా సానుకూలత ను వంద శాతం సాదించుటకు యం పి డి ఓ లు,పంచాయతీ సెక్రటరీలు,ఏ. పి యం లు సమన్వయం తో పని చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెంచన్లు పంపిణీ పై ప్రజా సానుకూలత లో యద్దనపూడి మండలం జిల్లా లోని మొదటి స్థానంలో ఉండంతో జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా యం పి డి ఓ ను ఆదేశించారు. మిగిలిన మండలాల అధికారులు యుద్ధనపూడిని ఆదర్శం గా తీసుకొని పని చేయాలని ఆదేశించారు.స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా జరుగుతున్న పనులలో యుద్ధనాపూడి మండలం మొదటి స్థానంలో ఉందని తెలిపారు. చేరుకుపల్లె,అమృతాలూరు మండలాలు చివరలో ఉండంతో ఏమిటి సమస్యని సంభందిత అధికారులను ఆదేశిం చారు.19 శాఖల ద్వారా జరుగుతున్న క్యాంపియన్ అన్నింటి లోను వేటపాలెం మండల చివరలో ఉందని ఇంప్రూవ్ చేయాలని ఎంపీడీవో ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పంచాయతీ అధికారి, యల్.ప్రభాకర్ రావ్, గ్రామీణ నీటి సరఫరా శాఖ,ఎస్ ఈ ఆనంతరాజు,పి డి డిఆర్డీఏ సింగయ్య,గిరిజన సంక్షేమ మరియు సాధికారత అధికారి అబ్బులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మ రక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి



రాయల్ జర్నలిజం (వేటపాలెం), జనవరి 27:ధర్మో రక్షితి రక్షితః అన్న ఆర్యోక్తుల సూక్తిని పాటిస్తూ ప్రతి ఒక్కరూ ధర్మ రక్షణలో భాగస్వాములు కావాలని కేపాల్ మిల్ రిటైర్డ్ ప్రొడక్షన్ మేనేజర్, చీరాల సత్యసాయి సేవాసమితి పూర్వపు కన్వీనర్ పి. ఉమామహేశ్వరరావు తెలిపారు. రధసప్తమి సందర్భంగా వేటపాలెం బాబా ఫస్ట్ ఎయిడ్ సెంటర్, స్వర్ణ మెడికల్ స్టోర్స్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి స్టేషన్ రోడ్డు నందలి కారంచేటి బిల్డింగ్ నందు ఆయన ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. వేదాలు, రామాయణం, భారతం, భాగవతం, భగవద్గీత నందలి పలు విషయాలు తెలిపి ప్రతి విషయంలో భగవంతుని చూస్తూ ఆయనకే సమర్పించాలని, ఆధ్యాత్మిక చింతనతో జీవితం గడపాలని, సర్వం భగవంతుడు ఇచ్చిందేనని, ఉన్నంతలో భగవంతుని ప్రార్థిస్తూ జీవితం ఆనందంగా గడపాలని తెలిపారు. జీవితంలో కామ, క్రోధ వంటి అరిషడ్ వర్గాలను జయిస్తే ముక్తి లభిస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో తెలుగు అధ్యాపకురాలు మృదుల, కారంచేటి శివరామకృష్ణ, స్వర్ణలత, డా. మౌనిక, శ్రీ స్వయంభూ గణపతి దేవాలయ మహిళా కార్యకర్తలు, సనాతన ధర్మ మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.



# ఈనెల 29వ తేది నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు వర్ధంతి వేడుకలు

## ప్రముఖ గాయనీ గాయకులచే సినీ సంగీత విభావరి, గజల్స్ గానామృతం



రాయల్ జర్నలిజం (ఒంగోలు), జనవరి 27: ఈనెల 29వ తేది నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు వర్ధంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు, అందులో భాగంగా ప్రముఖ గాయనీ గాయకులచే సినీ సంగీత విభావరి, గజల్స్ గానామృతం ఏర్పాటు చేసినట్లు అక్కినేని కళాపరిషత్ అధ్యక్షుడు కళ్ళగుంట కృష్ణయ్య తెలిపారు. అక్కినేని కళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు 13వ వర్ధంతి వేడుకల బ్రోచర్లు పి.డి.సి.సి. బ్యాంక్ చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య మంగళవారం ఆవిష్కరించి అక్కినేని వర్ధంతి వేడుకలను విజయవంతం చేయవలసిం దిగా కోరారు. అక్కినేని కళాపరిషత్ అధ్యక్షుడు కళ్ళగుంట కృష్ణయ్య మాట్లాడుతూ ఈనెల 29వ తేదీ గురువారం సాయంత్రం 5 గంటల నుండి ఒంగోలులోని సి.వి.ఎన్. రీడింగ్ రూమ్ ఆవరణలో ప్రముఖ గాయనీ గాయకులచే అక్కినేని నటించిన సినిమాల్లోని పాటలతో సినీ సంగీత విభావరి మరియు గజల్ శ్రీనివాస్ చే గజల్స్ విభావరి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రముఖ గజల్ గాయకుడు, ట్రిపుల్ గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గ్రహీత గజల్ మాస్ట్రో గజల్ శ్రీనివాస్ కి నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వ రరావు-2026 అవార్డు ప్రదానం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ముఖ్య అతిథులుగా ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్ రావు, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, నగర కమిషనర్ డాక్టర్ కోడూరు వెంకటేశ్వరరావు, కాకతీయ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు మండవ మురళీకృష్ణ చందమామ హాస్పిటల్ డాక్టర్ కె. మురళీధర్ రెడ్డి, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు శిద్దా సూర్యప్రకాశరావు తదితరులు పాల్గొంటారని తెలిపారు. అక్కినేని అభిమానులు, పాతపాటల ప్రియులు, ఘంటసాల మాస్టర్ అభిమానులు



పెద్ద సంఖ్యలో పాల్గొని నట సామ్రాట్ అక్కినేని నాగేశ్వరావు వర్ధంతి వేడుకలను విజయవంతం చేయవలసిందిగా కోరారు. కార్యక్రమంలో ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు, అక్కినేని కళాపరిషత్తు ఉపాధ్యక్షులు తొట్టెంపూడి కృపారావు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో సత్తా చాటిన చిన్నారులు



రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 27: జాతీయ స్థాయిలో రాజస్థాన్ రాష్ట్రం జైపూర్ పట్టణంలోని ఎస్ఎమ్ఎస్ ఇండోర్ స్టేడియంలో జనవరి 18 నుండి 23వ తేదీ వరకు నిర్వహించిన ఇండియా తైక్వాండో థర్డ్ కిడ్స్ ఛాంపియన్ ఆఫ్ ఛాంపియన్స్ 2025--2026 పోటీలలో బాపట్ల జిల్లాలో ఏఆర్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న 2013 బ్యాచ్?కు చెందిన కానిస్టేబుల్ మల్లెల విజయ్ బాబు కుమార్తె రంజయు లోచన్, కుమారుడు నిక్షిప్త విజయ్ మెడల్స్ సాధించారు. మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఈ చిన్నారులు తమ తండ్రి విజయ్ బాబుతో కలిసి జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ చిన్నారులను ఆత్మీయంగా అభినందించి, సాధించిన పతకాలను అందజేశారు. మల్లెల విజయ్ బాబు కుమార్తె రంజయు లోచన్ (9 సం.), కుమారుడు నిక్షిప్త విజయ్ (7 సం.) లు గత సంవత్సరం డిసెంబర్ 27, 28 తేదీలలో గుంటూరు జిల్లా తెనాలి పట్టణంలో తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెకండ్ ఏపీ స్టేట్ కిడ్స్ అండ్ ఫెడరేషన్ కప్--2025 లో ఇరువురు గోల్డ్ మెడల్స్ సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జాతీయ స్థాయిలో జనవరి 18 నుండి 23వ తేదీ వరకు రాజస్థాన్ రాష్ట్రం జైపూర్ పట్టణంలోని ఎస్?ఎమ్?ఎస్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఇండియా తైక్వాండో థర్డ్ కిడ్స్ ఛాంపియన్ ఆఫ్ ఛాంపియన్స్ 2025--2026 పోటీలలో ఇరువురు సత్తా చాటారు. రంజయు లోచన్ రజత పతకం, నిక్షిప్త విజయ్ కాంస్య పతకం సాధించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో విధులు నిర్వహించే సిబ్బంది నిరంతరం విధి నిర్వహణలోనే ఎక్కువ సమయం గడపాల్సి ఉంటుందని, కుటుంబానికి ప్రత్యేకంగా సమయం కేటాయించే అవకాశం చాలా తక్కువగా ఉంటుందన్నారు. అయినప్పటికీ విధి నిర్వహణలో బిజీగా ఉన్నా తన పిల్లలను క్రీడల వైపు ప్రోత్సహించిన కానిస్టేబుల్ విజయ్ బాబును ప్రత్యేకంగా అభినందించారు. పోలీస్ కుటుంబాల్లోని పిల్లలు చిన్న వయసులోనే క్రమశిక్షణతో కూడిన క్రీడల్లో రాణించడం ఎంతో ఆనందదాయకమన్నారు. తైక్వాండో వంటి ఆత్మరక్షణ క్రీడల్లో రంజయు లోచన్, నిక్షిప్త విజయ్ జాతీయ స్థాయిలో పతకాలు సాధించి జిల్లా పేరు, పోలీస్ శాఖ ప్రతిష్టను పెంపొందించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో ఈ చిన్నారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించి మంచి గుర్తింపు పొంది జిల్లాకు, జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ మల్లెల విజయ్ బాబు, చిన్నారులు రంజయు లోచన్, నిక్షిప్త విజయ్, చిన్నారులకు కోచ్ గా వ్యవహరించిన ఎం.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వారానికి ఐదు రోజులు పని చేస్తాం

## ప్రభుత్వ బ్యాంకు ఉద్యోగుల డిమాండ్




రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 27: దేశవ్యాప్తంగా మంగళవారం ప్రభుత్వ రంగ బ్యాంకులకు అంతరాయం కలిగింది. పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచ్ నందు స్టేట్ బ్యాంకు ఉద్యోగులు బ్యాంకు ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారానికి ఐదు రోజులు పని దినాన్ని వెంటనే అమలు చేయాలని బ్యాంకు యూనియన్ లో ఐక్య వేదిక (యు ఎఫ్ బి యు) పిలుపుమేరకు మంగళవారం సమ్మె చేయటం జరిగిందన్నారు. డిమాండ్లపై చీఫ్ లేబర్ కమిషనర్ తో ఈనెల 23న జరిపిన చర్చలు ఫలప్రదం కాకపోవటంతో సమ్మె చేయాలని 9 సంఘాల ఉమ్మడి వేదిక పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. బ్యాంకు ఉద్యోగుల డిమాండ్లలో ప్రధానంగా వారానికి ఐదు రోజుల పని దినాలు(ఇప్పటికే రెండు శనివారాలు సెలవులు ఉన్నాయి). వేతనాల పెంపు, పెన్షన్ సంస్కరణలు, 12వ ద్వైపాక్షిక వేతన ఒప్పందం, పూర్తిగా అమలు కావాలన్నవి ఉన్నాయి. అంతేకాదు, ప్రభుత్వ బ్యాంకుల ప్రైవేటీకరణకు నిరసన, ఆటోమేషన్, ఔట్?సోర్సింగ్ వల్ల ఉద్యోగాలపై వస్తున్న ముప్పు, పని ఒత్తిడి తగ్గించాలని, మెరుగైన వర్కింగ్ కండిషన్స్ ఉండాలని, సిబ్బంది కొరత తీర్చాలని, పాత పెన్షన్ స్కీమ్ (ఓపీఎస్) పునరుద్ధరణ లేదా మెరుగైన పెన్షన్ బెనిఫిట్స్ ఇవ్వాలని బ్యాంకు ఉద్యోగులు కోరుతున్నారు. మంగళవారం బ్యాంకు ఖాతాదార్లు కొందరు సమ్మె వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# బాధ్యతలు గుర్తించి, ప్రజలకు మంచి సేవలు అందేలా చూడాలి

**తహసిల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ: మీ ఇంటిని ఇలానే ఉంచుకుంటారా?: జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్**



**రాయల్ జర్నలిజం (యద్దనపూడి),జనవరి 27:**
బాధ్యతలు గుర్తించి పద్ధతిగా పనిచేయండి, ప్రజలకు మంచి సేవలు అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి అన్నారు. యద్దనపూడి మండల తహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయం అపరిశుభ్రంగా ఉండడంపై అసహనం వ్యక్తం చేశారు. పూర్తిగా దెబ్బ తిన్న ఫర్నిచర్ ను మూడు గదులలో నిరుపయోగంగా ఉంచడం ఏమిటని ప్రశ్నించారు. ఒకవైపు స్లాబ్ పెచ్చులు ఊడడం, పనికిరాని వస్తువులు, చెత్త ఆయా గదులలో ఉండడం, కనీసం లైట్లు వెలగకపోవడంపై నిలదీశారు. మీ ఇంటిని ఇలానే ఉంచుకుంటారా, ఇంత నిర్లిప్తంగా ఉంటే ప్రజలకు ఎలా సేవలందిస్తారని అసంతృప్తి వ్యక్తం చేశారు. జనరేటర్ ఉండి మరమ్మతులు చేసుకోలేకపోవడం ఏమిటని ప్రశ్నించారు. కార్యాలయంలో ఉద్యోగుల కేటాయింపు హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి సీటు వద్దకు వెళ్లి ఎవరెవరు ఏ పని చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. వెబ్ ల్యాండింగ్ ద్వారా భూముల విభజన, యజమానుల పేర్ల మార్పులను ఆయన పరిశీలించారు. వెబ్ ల్యాండ్ లో వచ్చిన అర్జీల పరిశీలన, పరిష్కారంపై కలెక్టర్ ఆరా తీశారు. రికార్డుల గదిని తెరిపించి దస్త్రాలను పరిశీలించారు. ఐ విఆర్ఎస్ సర్వేలో ప్రజల నుంచి వ్యతిరేకత 60శాతం, సంతృప్తి స్థాయి 40శాతం మాత్రమే ఉండడంపై ఆరా తీశారు. ఆర్ ఓ ఆర్ అడంగల్ సేవల్లో బాపట్ల జిల్లాలో చివరగా ఉందని కలెక్టర్ అన్నారు. గడిచిన నెలలో ఆన్ లైన్ ద్వారా నమోదైన అర్జీని పరిశీలించారు. సర్వేనెంబర్ 243లోని 11.50 ఎకరాల భూమి విభజన చేయాలని నమోదైన దరఖాస్తును పరిశీలించారు. వెబ్ ల్యాండ్ లో 1,055,1,056 కింద ఉన్న సదర్ భూమికి విచారణ జరిపిన దస్త్రాలను బయటికి తీసి విచారించారు. భూమిని క్షేత్రస్థాయి పరిశీలన చేయకుండా, దరఖాస్తుదారుని సంప్రదించకుండా, విచారణ చేయకుండా ఎలా వెబ్ ల్యాండ్ లో ఎక్కించారని నిలదీశారు. తహసిల్దార్ కె రవి కుమార్, ఉప తహసిల్దార్, ఆర్ ఐ లు క్షేత్రస్థాయిలో విచారణ జరపకుండా ఎలా సంతకాలు చేశారని ప్రశ్నించారు. రెవిన్యూ ఇన్స్పెక్టర్గా పనిచేస్తున్న జ్యోతి క్షేత్ర పరిశీలన చేయకపోవడంపై మందలించారు. ఐ వి ఆర్ ఎస్ లో ఎన్ని ప్రశ్నలు ఉంటాయో కూడా తెలియకుండా ఎలా పనిచేస్తున్నారని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. విఆర్ఓ



కోటేశ్వరరావు నిబంధనల ప్రకారం సంతకాలు చేయకపోవడంపై ఫోన్ ద్వారా మాట్లాడారు. నిర్లిప్తంగా పనిచేస్తే ఉపేక్షించేది లేదన్నారు. వెంటనే సంబంధిత దరఖాస్తుదారుడైన ఆ భూమి యజమాని యద్దనపూడి మండలం యద్దన్నపూడి గ్రామానికి చెందిన యడ్లపల్లి వీరాంజనేయులుతో ఫోన్ లోనే కలెక్టర్ మాట్లాడారు. ఈ పనికి ఎంత ఖర్చు అయ్యింది, ఎక్కడ దరఖాస్తు చేసుకున్నారు. ఎవరిని సంప్రదించారంటూ ఆరా తీశారు. రెవెన్యూ అధికారులు, సిబ్బంది పనితీరు మార్చుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. 15 రోజుల్లో మీ విధులపట్ల అవగాహన పొంది, ప్రజలకు మంచి సేవలు అందించాలన్నారు. లేకుంటే క్రమశిక్షణ చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రభుత్వం నిబంధనలను అనుసరించి నిబద్ధతతో పనిచేయాలని ఆయన సూచించారు.

# ఉత్తమ ప్రశంసా పత్రం అందుకున్న సీసీయస్ సిఐ



రాయల్ జర్నలిజం (చీరాల), జనవరి 27: 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా బాపట్ల సీసీయస్ సిఐ పేర్లి ప్రేమయ్య బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్, కలెక్టర్ వినోద్ కుమార్ చేతుల మీదుగా సోమవారం ఉత్తమ ప్రశంస పత్రం అందుకున్నారు. సిఐ ప్రేమయ్య బాపట్ల జిల్లాలో అతి తక్కువ సమయంలో నేర పరిశోధనలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొని తన సిబ్బంది పట్ల బాధ్యత వహిస్తూ బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర రావు, డీఎస్పీచే అభినందనలు పొందారు. ఈ సందర్భంగా సీసీయస్ సిబ్బంది, కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు అభినందనలు తెలియజేశారు.

# రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆర్డీవో సమావేశం



రాయల్ జర్నలిజం (చీరాల), జనవరి 27:
చీరాల ఆర్డీవో టి. చంద్రశేఖర నాయుడు తహసీల్దార్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఇప్పటివరకు నమోదైన, తొలగించిన, సవరించిన ఓటర్ల గురించి వివరించి బూతుల వారీగా కొత్తగా ఓటర్లను చేర్చాలని, బూత్ లెవెల్ ఆఫీసర్లతో రాజకీయ పార్టీల బూత్ లెవెల్ ఏజెంట్లు సమన్వయంతో పారదర్శకంగా ఓటర్లు నమోదు ప్రక్రియ చేయాలని సూచించారు. అలాగే త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికకు సమాయత్తం కావాలని దానికి సంబంధించి బూత్ ఆఫీసర్స్ , బూత్ లెవెల్ ఏజెంట్లతో సమావేశం ఏర్పాటు చేసి అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చీరాల, వేటపాలెం తహసీల్దార్లు గోపికృష్ణ, గీతారాణి, చీరాల మున్సిపల్ కమిషనర్ డానియల్, రాజకీయ పార్టీల ప్రతినిధులు డా. మార్కండేయులు (జనసేన), కీర్తి ప్రసాద్ (తెలుగుదేశం), యాతం మేరి బాబు (వైసీపీ), భగత్ సింగ్ (బీఎస్పీ), పింజల భరణిరావు (బిజెపి), నలతోటి బాబురావు (సిపిఎం), మున్సిపల్, ఎంపీడిఓ, తహసీల్దార్ కార్యాలయాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి షటిల్ టోర్నమెంట్‌కు ఎంపికైన చీరాల క్రీడాకారులు

రాయల్ జర్నలిజం (చీరాల), జనవరి 27:
విజయనగరంలో ఫిబ్రవరిలో జరిగే రాష్ట్రస్థాయి షటిల్ టోర్నమెంట్ పోటీలకు చీరాల షటిల్ ఇండోర్ స్టేడియం క్రీడాకారులు ఎంపికయ్యారు. ఈ మేరకు మంగళవారం వారికి అభినందన సభ జరిగింది. ఈనెల 25వ తేదీ ఆదివారం పర్చూరు ఎన్టీఆర్ ఇండోర్ స్టేడియంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా 52వ షటిల్ టోర్నమెంట్ (సెలక్షన్స్) ఎంపిక కార్యక్రమం నిర్వహించారు. 75 ప్లస్ సింగిల్స్ విజేతగా తుపాకుల నాగేశ్వరరావు, 75 ప్లస్ డబుల్స్ విన్నర్స్ గా జి నాగిరెడ్డి, టి నాగేశ్వరరావు ఎంపికయ్యారు. 35 ప్లస్ ఉమెన్స్



విభాగంలో కె. కిరణ్మయి విన్నర్ గా, 35 ప్లస్ డబుల్స్ మహిళా విభాగంలో కే. కిరణ్మయి, సిహెచ్ మేరీప్రియ విన్నర్స్ గా నిలిచారు. 60 ప్లస్ పురుషుల విభాగంలో కె ఎస్. మూర్తి విన్నర్ గా, 60 ప్లస్ పురుషుల విభాగంలో విన్నర్స్ గా ఆర్కే నాయుడు, కె ఎస్. మూర్తి ఎంపికయ్యారు. వీరిని సీనియర్ షటిల్ క్రీడాకారులు డాక్టర్ ఐ. బాబురావు, డాక్టర్ హనుమాన్, డాక్టర్ శంకరరెడ్డి, బట్ట మోహన్ రావు, ఊటుకూరు సత్యనారాయణ, మద్దు కేదార్నాథ్, జీవి నాగేశ్వరరావు, పవన్, శ్రీనివాస్ తదితరులు అభినందించారు

# స్కూల్ పిల్లలకు విద్యా సామాగ్రి పంపిణీ



రాయల్ జర్నలిజం (పొన్నూరు), జనవరి 27: మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బ్లడ్ వెల్ఫేర్ సౌజన్యంతో పింకీ పుట్టినరోజు సందర్భంగా కావూరు శ్రీ తిలక్ జాతీయ ఎయిడెడ్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు జామెంట్రీ బాక్స్, పెన్సిల్, స్కేల్, ఎరేజర్, మర, పెన్ను, చాక్లెట్లు, బిస్కెట్లు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్కూలు యాజమాన్యం తుమ్మల రామకృష్ణ మాట్లాడుతూ పింకీ జన్మదినాన్ని పురస్కరించుకొని స్కూల్ విద్యార్థులకు ఉపయోగపడే విధంగా విద్యా సామాగ్రి పంపిణీ చేయడం జరిగిందని, మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ టీం చేస్తున్న కార్యక్రమాలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు తిరుమలశెట్టి ఉమాశంకర్, కార్యదర్శి గుడివాడ పవన్, ట్రెజరర్ చిలకపాటి సింహాద్రి, స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించాలి



రాయల్ జర్నలిజం (వేటపాలెం), జనవరి 27:2026 పది ఫలితాల్లో కొత్తపేట హైస్కూలు విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని బత్తుల ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్, విశ్రాంత ప్రిన్సిపాల్ బత్తుల బ్రహారెడ్డి తెలిపారు. బత్తుల ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 10వ తరగతి చదువుచున్న 137 మందికి విద్యార్థులకు మంగళవారం ట్రస్ట్ ఛైర్మన్, రిటైర్డు ప్రిన్సిపాల్ బత్తుల బ్రహ్మారెడ్డి రూ. 10వేలు విలువైన స్టడీ మెటీరియల్స్ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 వతరగతి పబ్లిక్ పరీక్షలలో విద్యార్థులందరూ మంచి ఫలితాలతో ఉత్తీర్ణత సాధించాలని, చదువుతో పాటు నైతిక విలువలు పెంచుకొని ఆసక్తిఉన్న రంగంలో రాణించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. పాఠశాల తరుపున దాత బ్రహ్మారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు కె. నాగేంద్రరావు, హనుమంతరావు, డేవిడ్, ఉపాధ్యాయి సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్య ఇంటర్నేషనల్ స్కూల్స్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుక




రాయల్ జర్నలిజం (వేటపాలెం), జనవరి 27:
మండలంలోని చల్లారెడ్డిపాలెం జాతీయ రహదారిలోని విద్య ఇంటర్నేషనల్ స్కూల్లో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుక ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్య విద్యాసంస్థల చైర్మన్ ఎన్. ప్రకాశరావు హాజరయ్యారు. ఆత్మీయ అతిథులుగా గతంలో విద్యా విద్యా సంస్థలలో విద్యనభ్యసించి ఉన్నత స్థానంలో ఉన్న టిసిఎస్ సంస్థలో హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ విభాగాధిపతిగా పనిచేస్తున్న వి. భాను ప్రకాష్, కాస్మటాలజిస్ట్ డాక్టర్. పి . శ్రీకాంత్, రేణు ఫైబర్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ పి. రవికుమార్, వంశీ కన్స్ట్రక్షన్స్ అధినేత వి. మదన్ వంశీ, న్యాయవాది జీ.కే. ఈశ్వరీరెడ్డిలను సన్మానించారు. అనంతరం ఇటీవల నిర్వహించిన రంగవల్లుల పోటీలలో విజేతలు, ఒలంపియాడ్ పరీక్ష విజేతలు, ఇటీవల రాష్ట్రస్థాయిలో నిర్వహించిన కరాటే పోటీల్లో విజేతలకు పూర్వ విద్యార్థుల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో విద్య ఇంటర్నేషనల్ స్కూల్స్ చైర్మన్ ఎన్. ప్రకాశరావు, ఎం జె ఆర్ విద్య ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపల్ రాధాకుమారి, ఎన్ పి ఆర్ ప్రిన్సిపాల్ అలీ సాహెబ్, మన ప్రిన్సిపాల్ షేక్ సుభాని, వైస్ ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, స్నేహలత, జాక్సన్, కోఆర్డినేటర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

రాయల్ జర్నలిజం (చీరాల), జనవరి 27: చీరాల మున్సిపాలిటీ పరిధిలోని పేరాల ఆంధ్రరత్న మున్సిపల్ హైస్కూల్లో మంగళవారం పాఠశాల వార్షికోత్సవం, పదవ తరగతి విద్యార్థుల ఫేర్వెల్ కార్యక్రమము ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న చీరాల మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. విద్యార్థుల గ్రూప్ ఫోటోలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో తొమ్మిదో వార్డు కౌన్సిలర్ లలితా రాజశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమోహన్ రావు, పాఠశాల కమిటీ సభ్యులు ధనుంజయుడు, మునీర్ ఖాన్, ఉపాధ్యాయులు జగన్నాథచార్యులు, కుమార్, మాధవి, జ్యోతి, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# పెరిగిన జరీ ధరలు: చేనేతపై పెనుబారం



రాయల్ జర్నలిజం (వేటపాలెం), జనవరి 27:
ఇప్పుడిప్పుడే ఊపిరి పిలుచుకుంటున్న చేనేత వ్యవస్థపై జరీ ధరలు పెనుబారంగా మారాయి. పెరుగుతున్న సిల్వర్, కాపర్ ధరలు చేనేత వ్యవస్థలో వాడే అంచు బోర్డర్?కు, బుటాలకు ఉపయోగించే హెచ్ఎఫ్ జరీ ధరలు అమాంతం పెరగడం చేనేత వ్యవస్థపై పెనుబారంగా మారింది. గత మూడు నాలుగు నెలల క్రితం రూ. 400 నుండి రూ. 500 మధ్యలో ఉండే జరి మార్క్ ధర సుమారు రూ. 850 నుంచి రూ. 900కు పెరగగా చీరకు అదనంగా 300 నుంచి 400 రూపాయలు అధికంగా చీర తయారీ ఖర్చు అవుతుంది. పెరుగుతున్న ఆర్థిక ధరలను దృష్టిలో ఉంచుకొని చేనేతకు మజూరీల పెంపు అనివార్యం అవుతున్న ఈ తరుణంలో ఈ జరీ ధరలు అదుపు లేకపోవడం చేనేత వ్యవస్థ ఎలా ఉంటుందో అనే సందిగ్ధంలో ఉంది. దీనిని అనుసరించి వినియోగదారులు అందరూ కూడా సహకరిస్తూ వ్యవస్థను ముందుకు తీసుకువెళ్లే బాధ్యతను అందరూ భాగస్వాములై సహకరించాలని వస్త్ర తయారీదారులు కోరుతున్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# చల్లారెడ్డిపాలెంలో పశు ఆరోగ్య శిబిరం



రాయల్ జర్నలిజం (వేటపాలెం), జనవరి 27:
మండలంలోని చల్లారెడ్డిపాలెంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు పశువులను గురించిన కొన్ని సూచనలు సలహాలు రైతులకు అందించి నులిపురుగుల మందులను, ఖనిజ లవణ మిశ్రమములను, పశువులకు సంబంధించిన మందులను ఉచితముగా పంపిణీ చేశారు. వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ యానిమల్ హస్బెండరీ ఆఫీసర్ డాక్టర్ బి. వేణుగోపాల్, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ టి. ఆర్. కె. ప్రసాద్, చీరాల వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సజ్జా చిట్టిబాబు, వేటపాలెం వెటర్నరీ డిస్పెన్సరీ వైద్యులు డాక్టర్ శర్మిత భాగ్యశ్రీ, వీఏఏస్?లు పాల్గొన్నారు.

# పది విద్యార్థులకు ఘన వీడ్కోలు

## వేడుకగా గరల్స్ హైస్కూలు వార్షికోత్సవం



రాయల్ జర్నలిజం (వేటపాలెం), జనవరి 27:వేటపాలెం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో మంగళవారం పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం 9వ తరగతి విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. అనంతరం హైస్కూలు వార్షికోత్సవ వేడుక ఆనందోత్సాహాలతో జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దేవరకొండ సరోజిని మాట్లాడుతూ మార్చిలో జరగనున్న పదవ తరగతి పరీక్షలకు వేటపాలెం గరల్స్ హైస్కూలు నుంచి 146 మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు తెలిపారు. అనంతరం ఆయా సబ్జెక్ట్ టీచర్లు మంచి మార్కులు సాధించేందుకు విలువైన సూచనలు ఇచ్చారు. అనంతరం సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలను పిల్లల తల్లిదండ్రులు కూడా ఆనందంగా తిలకించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులందరికీ ప్రధానోపాధ్యాయులు ధన్యవాదాలు తెలిపారు.

# రోటరీ ఆధ్వర్యంలో వృత్తి సేవా పురస్కారాలు ప్రధానం



**రాయల్ జర్నలిజం (పర్చూరు), జనవరి 27:**
గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక రోటరీ భవనంలో సోమవారం రాత్రి వివిధ వృత్తుల్లో మెరుగైన సేవలు అందిస్తున్న ఆరుగురు విశిష్ట వ్యక్తులను గుర్తించి పూర్తి సేవ పురస్కారాలు అందజేయడంతో పాటు, వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అన్నంబొట్లవారి పాలెం యూనియన్ బ్యాంక్ మేనేజర్ నాగభైరు నాగమల్లేశ్వరరావు, చెరుకూరుకు చెందిన ప్రైవేటు ఉద్యోగి అంగిరేకుల వెంకటేశ్వర్లు , ఒకేషనల్ ఎక్సపర్ట్ ఎం ఆర్ లేజర్ ప్రింటర్స్ చీరాలకు చెందిన కొంజెటి నాగేశ్వరావు, నూతలపాడు సంఘ సేవకులు పోలూరి శివారెడ్డి , దేవరపల్లి పోస్ట్ మెన్ పాటిబండ్ల యేషయ్య , పర్చూరుకు చెందిన దివ్యాంగ వృత్తి నిపుణుడు షేక్ ఆయుబ్ లను సత్కరించారు. ఈ సందర్భంగా రోటరీ ఒకేషనల్ అవార్డ్స్ డైరెక్టర్ రావి సత్యనారాయణ సన్మాన గ్రహీతలను ఉద్దేశించి మాట్లాడుతూ ఇప్పుడు అందిస్తున్న సేవలు కన్నా మరింత మెరుగైన సేవలు ప్రజలకు సమాజాభివృద్ధికి తోడ్పాటు అందించాలని తెలిపారు . క్లబ్ అధ్యక్షుడు తోకల కృష్ణమోహన్ మాట్లాడుతూ రోటరీ సేవలు మరింత విస్తృత పరుస్తామని తెలిపారు . కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డి జీ ఎన్ డి కొల్లా శివరామకృష్ణ ప్రసాద్ , ఏ జి నాగభైరు శ్రీనివాసరావు, లంకా రఘురామిరెడ్డి, పోపూరి లక్ష్మనా నారాయణ రీజనల్ చైర్ ఒకేషనల్ సర్వీస్,క్లబ్ కార్యదర్శి కోమటి ఆంజనేయులు,రోటరీ సభ్యులు ,సన్మాన గ్రహీతలు యొక్క బంధుమిత్రులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఐకమత్యంతో హక్కులు పరిరక్షించుకోవాలి



రాయల్ జర్నలిజం (రేపల్లె), జనవరి 27:ఐకమత్యంతో అసంఘటిత రంగంలోని ప్రైవేటు ఎలక్ట్రీషియన్?లు తమ హక్కులను పరిరక్షించుకోవాలని, సమస్యలను పరిష్కరించుకోవాలని ప్రైవేటు ఎలక్ట్రీషియన్స్? అసోసియేషన్? అధ్యక్షుడు అంకిరెడ్డి ఉపేంద్ర పిలుపునిచ్చారు. జాతీయ ఎలక్ట్రీషియన్స్? దినోత్సవాన్ని పురస్కరించుకుని రేపల్లె ప్రైవేటు ఎలక్ట్రీషియన్? అసోసియేషన్? ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం తమ సమస్యలపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. పేద ఎలక్ట్రీషియన్? కుటుంబాలకు ప్రభుత్వం నివేసన స్థలాలను కేటాయించి గృహాలు నిర్మించి అందించాలన్నారు. తమ అసోసియేషన్?కు స్థలాన్ని కేటాయించి కార్యాలయం ఏర్పాటుకు ప్రభుత్వం సహకరించాలన్నారు. ప్రభుత్వం అందించే పథకాలు పొందేందుకు ప్రతి సభ్యుడికి బీఓసీ కార్డు తప్పనిసరిగా ఉండాలని, కార్డు కలిగిన సభ్యులు రెన్యువల్? చేసుకోవాలని, లేనివారు దరఖాస్తు చేసుకోవాలని కార్మికులకు సూచించారు. ఈ సందర్భంగా అసోసియేషన్? పతాకాన్ని ఆవిష్కరించారు. తొలుత ఓల్డ్?టౌన్? అంకమ్మ చెట్టు నుంచి ఇసుకపల్లి వరకు ఎలక్ట్రీషియన్?లు బైక్? ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కోడూరి వెంకట సురేష్, జాయింట్? సెక్రటరీ పఠాన్? షంషుద్దీన్, మాజీ అధ్యక్షుడు నీలా లక్ష్మణబాబు, నాయకులు యర్ల రాజేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# లార్వా దశలోనే పురుగును గుర్తించాలి



రాయల్ జర్నలిజం (భట్టిప్రోలు), జనవరి 27:మండల పరిధిలోని పెదపులివర్రు , సూరేపల్లి గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రేపల్లె సహాయ వ్యవసాయ సంచాలకులు ఎ.లక్ష్మి మాట్లాడుతూ మొక్క జొన్న పంటలో ఆశించు పురుగులు, తెగుళ్ళను గురించి వివరించారు. ముఖ్యంగా మొక్కజొన్న పంటకు తీవ్ర నష్టం కలుగజేసే కత్తెర పురుగు గురించి క్లుప్తంగా వివరించారు. కత్తెర పురుగు ను లార్వా దశలోనే గుర్తించడం ద్వారా దాని వల్ల కలిగే నష్టాన్ని నివారించ వచ్చున్నారు.లార్వా దశలో తల మీద తిరగబడిన వై ఆకారంలో మచ్చ ఉంటుందని దీని ద్వారా పొగాకు లద్దె పురుగు నుంచి దీన్ని వేరు చేసి నివారణ చర్యలు చేపట్టడం ద్వారా నష్టాన్ని తగ్గించవచ్చని తెలిపారు. పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు క్లోరాంట్ర నిలిప్రోల్ 75 మి.లీ ఎకరాకు, ఇమా మెక్టిన్ బెంజోయేట్ 100 గ్రా యకరాకు 140 లీటర్ల నీటికి కలుపుకుని పిచికారీ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ)వారి ఆధ్వర్యంలో కత్తెర పురుగు జీవిత చరిత్ర, లక్షణాలు, నష్టనివారణ చర్యలు వంటి సమాచారం ఉన్న కరపత్రాలను రైతులకు అందించారు. అనంతరం మొక్కజొన్న క్షేత్రాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి బ్రహ్మారెడ్డి, ఏఈఓ లక్ష్మీ ప్రసన్న, విఎఎ నఫీసా, రైతులు పాల్గొన్నారు.

# బిసి రుణాలను వెంటనే మంజూరు చేయాలి



రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 27:ఏపీ రాష్ట్రలో బిసి రుణాలను మంజూరు చేయడంలో నిర్లక్ష్యం తగదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు పేర్కొన్నారు. పట్టణంలోని పద్మశాలి సేవా సంఘం భవనంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలకు పెద్దపీటం వేస్తామన్న కూటమి ప్రభుత్వం ఆచరణలో పెట్టాలన్నారు. బీసీల సమస్యల పరిష్కారం పై చిత్తశుద్ధిగా ఉన్నామన్న మాటలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిలబెట్టుకోమన్నారు. బీసీ రుణాలు మంజూరు చేస్తున్నామని గత సంవత్సరం ఆర్భాటంగా ప్రకటించిన ప్రభుత్వం ఏ ఒక్కరికి వారి ఖాతాలో రాయితీ రుణాల మొత్తం వేయడంలో విఫలమైందన్నారు. తక్షణమే ఆ రుణాలను మంజూరు చేయాలన్నారు. బీసీ మహిళలను చేతి వృత్తిదారులుగా అభివృద్ధి చేయడానికి శిక్షణ తరగతులను నిర్వహించడం అభినదనీయమన్నారు. అయితే వారికి ఇస్తామన్న కుట్టుమిషన్లు వెంటనే మంజూరు చేయాలన్నారు. ఆదరణ ఫేస్ త్రీ రుణాలను త్వరితగతిన మంజూరు చేసి లబ్ధిదారులకు ఆయా పరికరాలు అందజేయాలన్నారు. 26 జిల్లా కేంద్రాల్లో పూలే భవనాలను నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. దమాషా లెక్కల ప్రకారం బీసీలకు కల్పిస్తానన్న రిజర్వేషన్ అమలులో కచ్చితంగా చేసే దానిపై స్పష్టత ప్రకటించాలన్నారు. నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయిలో కమిటీలను నియమిస్తున్నామన్నారు. త్వరలోనే బాపట్లలో రాష్ట్రస్థాయి బీసీ గర్జన నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నామని ఆయన ప్రకటించారు. ఇంకోలు, పాములు వద్ద బీసీలపై జరిగిన దాడులను ఖండించారు. బీసీ రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జీవీఎల్ మోహన్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్, గౌరవ అధ్యక్షుడు మద్దిబోయిన తాతయ్య, జిల్లా నాయకులు చేజర్ల సతీష్, మారం రవికుమార్, పిన్నిబోయిన వెంకటేశ్వర్లు, ఏడుకొండలు, కంకణాల రాంబాబు, గవిని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దర్శకుడు అనిల్ రావిపూడి తండ్రిని అభినందించిన హీరోలు చిరంజీవి, వెంకటేష్




రాయల్ జర్నలిజం (యద్దనపూడి), జనవరి 27:
ప్రముఖ సినీ దర్శకుడు అనిల్ రావిపూడి తండ్రి అయిన రావిపూడి బ్రహ్మయ్యను మన శంకర వరప్రసాద్ మూవీ హీరో చిరంజీవి, హీరో వెంకటేష్ లు అభినందించారు. అనిల్ స్వగ్రామం యద్దనపూడి మండలం చిలుకూరువారి పాలెం అనిల్ తండ్రి బ్రహ్మయ్య చిలకలూరిపేట డిపో నుండి పూనూరు ఆర్టీసీ బస్సు డ్రైవర్ గా పనిచేసేవారు. కష్టపడి కుమారుడును బీటెక్ వరకు చదివించారు. అనిల్ కు సినిమాలంటే ఇష్టం కావడంతో తన ఇష్ట ప్రకారం సినిమాల్లోకి పంపించారు. అనిల్ దర్శకత్వంలో తీసిన 9 సినిమాలు సూపర్ డూపర్ హిట్ కావడంతో మన శంకర్ వరప్రసాద్ సక్సెస్ ఫంక్షన్ లో బ్రహ్మయ్యను వారు అభినందించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ అనిల్ వల్ల తమ గ్రామానికి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అనిల్ అసోసియేషన్ అధ్యక్షులు కృపారావు, శ్రీనివాసరావు, కమ్మ పద్మారావు, జీవన్ బాబు, గ్రామస్తులు ఆయన అభినందించారు.

# వారందరికి గుడ్‌న్యూస్.. ఒక్కొక్కరికి రూ.75వేలు ఫ్రీగా ఇస్తారు, వాళ్లకు మాత్రం రూ.50వేలు



అమరావతి :కుప్పంలో 'సంజీవని' ప్రాజెక్టుతో వైద్య రంగంలో విప్లవం రానుందని చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు. గృహ నిర్మాణాలకు భారీగా ఆర్థిక సాయం, ఎస్సీ, బీసీ, ఎస్టీలకు అదనపు ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. అలాగే క్రీడా మైదానాల అభివృద్ధి, ఎంఎస్?ఎంఈలకు చేయూత, మహిళలకు ఆర్థిక సహాయం వంటి అనేక అభివృద్ధి పనులు జిల్లాలో వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. అలాగే గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు.కుప్పం నియోజకవర్గంలో ప్రారంభించిన 'సంజీవని' ప్రాజెక్టు వైద్య, ఆరోగ్య రంగంలో ఒక విప్లవాత్మక మార్పు తెస్తుందన్నారు చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్?కుమార్?. ఈ ప్రాజెక్టు ద్వారా రోగులకు వైద్యుల అపాయింట్?మెంట్లు, ఆరోగ్య సలహాలు, అవసరమైతే పెద్ద ఆసుపత్రులకు సిఫార్సులు సులభతరం అవుతాయన్నారు.రాష్ట్రంలోనే తొలిసారిగా కుప్పంలో ఈ ప్రాజెక్టును పైలట్?గా అమలు చేశామని.. ఫిబ్రవరి మొదటి వారం నుండి జిల్లా అంతటా విస్తరిస్తామన్నారు. చిత్తూరులోని పోలీసు పరేడ్? మైదానంలో జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కీలక అంశాలు వెల్లడించారు.గృహ నిర్మాణ పథకం కింద అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఆర్థిక సహాయం అందించి, సొంత ఇంటి కలను నెరవేర్చడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన హామీ ఇచ్చారు. ఎస్సీ, బీసీ, ఎస్టీ వర్గాల వారికి అదనపు ప్రోత్సాహకాలు అందించి, వారి గృహ నిర్మాణాలకు అండగా నిలుస్తున్నామని చెప్పారు. గృహ నిర్మాణాల కోసం ప్రతి ఇంటికి రూ.4 లక్షలు అందిస్తున్నామని, ఎస్సీ, బీసీ లబ్ధిదారులకు అదనంగా రూ.50వేలు, ఎస్టీలకు రూ.75వేలు మంజూరు చేస్తున్నామని చెప్పారు. గృహ నిర్మాణాల విషయంలో జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ ఏడాది జూన్ నుండి ఇప్పటివరకు పీజీఆర్?ఎస్?లో 72,042 విజ్ఞప్తులు అందాయని.. వాటిలో 60,631 పరిష్కరించామని కలెక్టర్ తెలిపారు. ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.కుప్పంలోని ఎన్టీఆర్? స్పోర్ట్స్ కాంప్లెక్స్?ను అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. మొత్తం రూ.22 కోట్ల నిధులతో పనులు జరుగుతున్నాయని కలెక్టర్ వివరించారు. చిత్తూరు జిల్లాలో 498 ఆదర్శ పాఠశాలలు ఏర్పాటు చేశామన్నారు. 2025 ఏప్రిల్? నుంచి ఇప్పటివరకు రూ.46 కోట్ల పెట్టుబడులతో 2,145 ఎంఎస్?ఎంఈలు (చిన్న, మధ్య తరహా పరిశ్రమలు) ఉత్పత్తిని ప్రారంభించాయని.. గత ఏడాది నుంచి 359 పరిశ్రమలకు అనుమతులు ఇచ్చామని వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం కింద 138 యూనిట్లకు రూ.5 కోట్ల మార్జిన్? నగదు మంజూరు చేశామన్నారు. ఎంఎస్?ఎంఈలకు రూ.36 కోట్ల రాయితీలు అందించామన్నారు. వివిధ పథకాల ద్వారా మహిళలకు ఆర్థిక సహాయం అందించారు.'అలాగే జిల్లాలో రూ.40.50 కోట్లతో పనులు చేపట్టారు.. గ్రామాల్లో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. తాగునీటి సమస్యను పరిష్కరించడానికి, అంగన్వాడీ కేంద్రాలను అభివృద్ధి చేయడానికి, గ్రామాల్లోని రోడ్లను బాగు చేయడానికి నిధులు కేటాయించారు. ఈ పనులన్నీ 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా జరుగుతున్నాయి. ఎస్టీ కాలనీల్లో కూడా అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి. రూ.7 కోట్ల విలువైన 185 పనులు పూర్తి చేశారు. 'పల్లె పండుగ 2.0' కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులు చేపట్టారు. రూ.105 కోట్లతో 1,526 పనులు ప్రతిపాదించగా, అందులో 277 పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. ఈ పనుల వల్ల గ్రామాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయి.రోడ్ల మరమ్మతులకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది. గుంతలు లేని రోడ్లను నిర్మించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. ఆర్? అండ్? బీ పరిధిలో 749 కి.మీ, రాష్ట్ర రహదారుల్లో 153 కి.మీల మేర రోడ్ల మరమ్మతులు పూర్తయ్యాయి' అని తెలిపారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# ఈ స్కూల్స్‌లో సీటొస్తే పండగే.. చదువు, హాస్టల్, ఫుడ్ ఫ్రీ.. వెంటనే దరఖాస్తు చేస్కోండి

అమరావతి :డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులాల్లో 2026-27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు మొదలయ్యాయి. ఐదో తరగతి, ఇంటర్మీడియట్ తో పాటు 6-10 తరగతుల్లో మిగిలిన సీట్లకు కూడా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఈ మేరకు విద్యార్థుల్లో తల్లిదండ్రులకు లక్ష లోపు ఆదాయం ఉన్నవారు, ప్రభుత్వ పాఠశాలల్లో చదివినవారు అర్హులు. ఫిబ్రవరి 19 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. అర్హులైన వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్?లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలు, కాలేజీల్లో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ ప్రవేశాలు జరుగుతున్నాయి. ఈ గురుకులాల్లో ప్రవేశాలకు విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. వచ్చే విద్యా సంవత్సరం.. అంటే 2026-27లో చదువుకోవాలనుకునేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు. ముఖ్యంగా ఐదో తరగతిలో చేరాలనుకునేవారికి, ఇంటర్మీడియట్ చదవాలనుకునేవారికి ఇది మంచి అవకాశం. అలాగే, 6 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు కూడా మిగిలిపోయిన సీట్లలో ప్రవేశాలు కల్పిస్తారు.ఐదో తరగతి, ఇంటర్మీడియట్ పూర్తి స్థాయిలో.. 6 నుంచి 10వ తరగతి వరకు మిగిలిపోయిన సీట్లను భర్తీ చేయనున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మొత్తం 21 గురుకుల పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 14 బాలికలు, 7 బాలుర కోసం ఉన్నాయి. తూర్పుగోదావరి జిల్లా కొత్తూరి జేసీ పాఠశాలలో ఇంటర్మీడియట్ (ఎంపీసీ, బైపీసీ) మాత్రమే అందుబాటులో ఉంది. కాకినాడ జిల్లా తునిలో 5 నుంచి 10వ తరగతి వరకు తరగతులు నడుస్తున్నాయి. కొత్తూరి జేసీ పాఠశాలలో కేవలం ఇంటర్మీడియట్ స్థాయిలోనే ప్రవేశాలు ఉంటాయి. ఇక్కడ ఎంపీసీ, బైపీసీ గ్రూపులు అందుబాటులో ఉన్నాయి. కాకినాడ జిల్లాలోని తునిలో ఉన్న గురుకుల పాఠశాలలో 5వ తరగతి నుంచి 10వ తరగతి వరకు తరగతులు నిర్వహిస్తున్నారు.ఈ ప్రవేశాల కోసం మొత్తం 1680 సీట్లు ఐదో తరగతికి, 1640 సీట్లు ఇంటర్మీడియట్?కు కేటాయించారు. ఎంపీసీ, బైపీపీ గ్రూపుల్లో ఒక్కోదానికి 640 సీట్లు.. ఎంఈసీ, సీఈసీ గ్రూపుల్లో ఒక్కోదానికి 160 సీట్లు, హెచ్?ఈసీ గ్రూపులో 40 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఈ ప్రవేశాలకు అర్హత సాధించాలంటే, విద్యార్థులు 3, 4 తరగతులను తమ సొంత జిల్లాలోని ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో చదివి ఉండాలి. అలాగే విద్యార్థుల తల్లిదండ్రుల వార్షికాదాయం లక్ష రూపాయలకు మించకూడదు. పరీక్షకు 10 రోజుల ముందు ఆన్?లైన్?లో విద్యార్థులకు హాల్? టికెట్లు అందుబాటులో ఉంచుతారు. ఈ స్కూల్స్?లో చదువు, హాస్టల్, భోజనం పూర్తిగా ఉచితం.ఐదో తరగతి ప్రవేశ పరీక్ష మార్చి 1వ తేదీన ఉదయం 9.30 నుంచి 11.00 గంటల వరకు జరుగుతుంది. ఇంటర్మీడియట్ ప్రవేశ పరీక్ష మధ్యాహ్నం 12.00 నుండి 1.30 గంటల వరకు నిర్వహిస్తారు. ఇంటర్మీడియట్‌తో పాటు ఐఐటీ/నీట్? శిక్షణ కోసం విద్యార్థులకు పరీక్ష మధ్యాహ్నం 3.00 నుంచి 4.30 గంటల వరకు ఉంటుంది. ఈ నెల 20 నుంచి దరఖాస్తుల



ప్రక్రియ ప్రారంభమైంది.. ఫిబ్రవరి 19 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. ఐదో తరగతి విద్యార్థులు దరఖాస్తు చేసుకునేందుకు వెబ్‌సైట్ http://apbragcet.apcfss.in.. అలాగే ఇంటర్ వాళ్ల కోసం వెబ్‌సైట్ http://apbragcet.apcfss.inter అందుబాటులో ఉంచారు. అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# ఏపీ తీర ప్రాంత ప్రజలకు ఊరట..




అమరావతి : ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతం తీవ్ర కోతకు గురవుతోంది. దీనికి అడ్డుకట్ట వేయడానికి పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలో పరిధిలో 'జియోట్యూబ్' సాంకేతికతతో రక్షణ గోడ నిర్మాణం చేపడుతున్నారు. కిలోమీటరు మేర ప్రయోగాత్మకంగా నిర్మిస్తున్నారు. ఫిబ్రవరి నాటికి 70 శాతానికి పైగా పనులు పూర్తవుతాయని నిర్మాణ సంస్థ ప్రతినిధులు చెబుతున్నారు. కాగా, దీని ఫలితాలను విశ్లేషించి.. మిగతా చోట్ల కూడా ఇలాంటి రక్షణ గోడ నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.ఆంధ్రప్రదేశ్? తీర ప్రాంతం తీవ్రంగా కోతకు గురవుతోంది. తీరంలోని బీచ్?లు, ఇళ్లు, రోడ్లతో సహా.. ఊళ్లనే సముద్రం తనలో కలిపేసుకుంటోంది. శ్రీకాకుళం, విజయనగరం మొదలు.. విశాఖ, కాకినాడ, కోనసీమ, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి దాకా తీర ప్రాంతాలు కలిగిన ప్రతి జిల్లా ఈ సముద్రపు కోతను ఎదుర్కొంటోంది. దీంతో తీర ప్రాంత ప్రజలకు సముద్రపు కోత.. కన్నీటికి కారణమవుతోంది. ఈ నేపథ్యంలో తీర ప్రాంతం కడలి కోతకు గురికాకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. తీర ప్రాంత కోతకు అడ్డుకట్ట వేయడానికి.. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం కోతను అరికట్టడానికి, ల్యాండ్ రిక్లెమేషన్, నీటి నిర్వహణలో ఈ జియోట్యూబ్ టెక్నాలజీని ఉపయోగిస్తారు. ముఖ్యంగా సముద్రపు కోతకు అడ్డుకట్ట వేయడానికి.. ఆరు స్టేజీల్లో జియోట్యూబ్ రక్షణ గోడ నిర్మాణం చేపడతారు. ముందుగా జియో టెక్స్?టైల్? ఫ్యాబ్రిక్??తో తయారు చేసిన ట్యూబ్?ల్లో ఇసుక నింపుతారు. వాటిని నిర్దేశించిన పొడవులో తీర ప్రాంతంలో గోడలా అమర్చుతున్నారు.ఈ జియోట్యూబ్?కు ఇరువైపులా పాలిప్రొపైలిన్? జియో సింథటిక్? తాడుతో చేసిన గాబియన్? బాక్స్?లు (150ఐ150ఎ ఎ) అమర్చుతారు. ఆ బాక్సుల్లో గ్రానైట్? రాళ్లను నింపి.. వాటి మధ్యలో ఉన్న ఖాళీ స్థలంలో ఇసుక పోస్తారు. అలల ఉద్ధృతి, అక్కడ నేల స్వభావాన్ని అంచనా వేసి ఈ జియోట్యూబ్ రక్షణ గోడను నిర్మిస్తున్నారు. సంప్రదాయిక పద్ధతుల కంటే ఇది సులభమైన, తక్కువ ఖర్చుతో పూర్తవుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే ఈ సాంకేతికతను తమిళనాడు, ఒడిశాలో వినియోగించారు.పశ్చిమగోదావరి జిల్లాలోని పెదమైనవానిలంక (పీఎం) లంకలో తీరం వేగంగా కోతకు గురవుతోంది. ఆ ప్రాంతంలో కోట్ల రూపాయలు విలువైన సర్వి, కొబ్బరి తోటలు సముద్రంలో కలిసిపోతున్నాయి. దీనికి అడ్డుకట్ట వేసేందుకు 2022లో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్?.. రక్షణ గోడ ప్రాజెక్టుకు ఆమోదం తెలిపారు. ఈ క్రమంలో డెలైట్? సంస్థ కార్పొరేట్? సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల్లో భాగంగా రూ. 13.50 కోట్లు మంజూరు చేసింది.అనతంరం మద్రాస్? ఐఐటీ నిపుణుల డిజైన్స్, సూచనల ఆధారంగా 2025 మేలో పనులు ప్రారంభం అయ్యాయి. పుణెకు చెందిన గార్వారి కంపెనీలు రక్షణ గోడ నిర్మాణం చేపట్టింది. కాగా, వచ్చే నెలలో 70 శాతానికి పైగా పనులు పూర్తవుతాయని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ఇక్కడ నిర్మించే రక్షణ గోడ ఫలితాలను విశ్లేషించింది.. మార్పులు చేర్పులతో మిగిలిన చోట్ల నిర్మాణం చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేశారు.

# ఏపీలో మారనున్న పట్టణాల రూపురేఖలు.. రూ. 52 వేల కోట్లతో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులు..!



అమరావతి :పెరుగుతున్న పట్టణీకరణ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా పట్టణాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. రూ. 52 వేల కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. రోడ్లు, వరద నీటి కాలువలు, తాగునీరు, స్ట్రీట్ లైట్లు, ఆరోగ్యం తదితర అంశాల్లో సౌకర్యాలను మెరుగుపరచాలని లక్ష్యంగా పెట్టుకుంది. కేంద్ర, రాష్ట్ర నిధులతో పాటు వివిధ బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి నిధులు సమీకరించి.. 2028 నాటికి పనులు పూర్తి చేయాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది.దేశవ్యాప్తంగా పట్టణ జనాభా రోజురోజుకు పెరుగుతోంది. విద్య, ఉపాధి, వ్యాపారాల నిమిత్తం పట్టణాలకు వలసలు పెరుగుతున్నాయి. తాకిడి ఎక్కువై పట్టణాలపై భారం పడుతోంది. మౌలిక సదుపాయాలు సరిపోవడం లేదు. ఆంధ్రప్రదేశ్?లో కూడా ఇలాంటి పరిస్థితే కనిపిస్తోంది. 2011 జనాభా లెక్కల ప్రకారం ఏపీ పట్టణ జనాభా 29.4 శాతం నుంచి 37 శాతానికి పెరిగినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. దీనికి తోడు రాష్ట్రంలో మేజర్ గ్రామపంచాయతీల్లో పట్టణీకరణ వేగంగా జరుగుతోంది. ఈ నేపథ్యంలో అన్ని సదుపాయాలతో పట్టణాల రూపురేఖలు మార్చాలని ప్రభుత్వం భావిస్తోంది. పట్టణప్రాంతాల్లో రాబోయే 20 ఏళ్లకు సరిపడా మౌలిక సదుపాయాలు మెరుగుపరిచేందుకు కేంద్ర ప్రభుత్వంతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం రూ. 52 వేల కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.రోడ్లు, వరద నీటి కాలువలు, తాగునీరు, స్ట్రీట్ లైట్లు, ప్రజారోగ్యానికి సంబంధించిన మౌలిక సదుపాయాలు మెరుగుపరుస్తారు. 2028 నాటికి రూ. 52 వేల కోట్లతో ప్రతిపాదించిన పనులు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. కాగా రాష్ట్రవ్యాప్తంగా పుర, నగరపాలక సంస్థలు, నగర పంచాయతీల పరిధిలో కొత్తగా 1,450 కిలోమీటర్ల మేర సిమెంట్, తారు రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు చేశారు. నగరాలు, పట్టణాల్లో 23,611 కిలోమీటర్ల మేర వరద నీటి కాలువల నిర్మాణం చేయాలని ప్రతిపాదనలు ఉన్నాయి. ఇందుకు రూ.4,849 కోట్లు అవసరమని అధికారులు అంచనా వేస్తున్నారు. కాగా, రాష్ట్రవ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో 302.01 మిలియన్? లీటర్ల మురుగు నీటిని శుద్ధి చేసేలా, 289 మిలియన్? లీటర్ల తాగునీరు అదనంగా అందుబాటులోకి తీసుకొచ్చేలా కొత్త ప్రాజెక్టులు ప్రతిపాదించారు. అంతేకాకుండా 87,672 ఎల్?ఈడీ స్ట్రీట్ లైట్స్ అమర్చాలను కూడా ప్రతిపాదనలు చేశారు.కాగా, కేంద్ర పథకాల సమర్థ వినియోగంతో పాటు పుర, నగరపాలక సంస్థల నిధులతో.. ఈ ప్రతిపాదిత మౌలిక సదుపాయాల పనులు చేపట్టేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. అందులో పుర, నగరపాలక సంస్థల సాధారణ నిధులతో సిమెంట్, తారు రోడ్ల నిర్మాణం చేపడతారు. ఇక వరద నిటీ కాలువల నిర్మాణం.. పట్టణాభివృద్ధి సంస్థల నిధులతో చేపట్టనున్నారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం నుంచి అర్బన్? ఛాలెంజ్? ఫండ్? కింద ఏటా రూ. 10 వేల కోట్ల చొప్పున పదేళ్లలో రూ. లక్ష కోట్లు సాధించాలని ఏపీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఆ నిధులతో నగరాలు, పట్టణాల రూపురేఖలు మార్చాలని భావిస్తోంది. కాగా, తొలి దశలో భాగంగా రూ. 30 వేల కోట్లతో చేపట్టనున్న ప్రాజెక్టులకు సంబంధించి కేంద్రానికి ప్రతిపాదనలు పంపించనుంది.మరోవైపు, సాస్కీ స్కీమ్?లో భాగంగా కేంద్రం నుంచి రూ. 2 వేల కోట్లు రాబట్టాలని, అర్బన్ ఇన్?ఫ్రాస్ట్రక్చర్ డెవలప్?మెంట్ ఫండ్ (యూఐడీఎఫ్?), ఏషియన్? ఇన్?ఫ్రాస్ట్రక్చర్? ఇన్వెస్ట్?మెంట్? బ్యాంకు (ఏఐఐబీ) లోన్లతో పాటు అమృత్? పథకం ద్వారా రూ. 15,500 కోట్ల నిధులు సమీకరించాలని ఏపీ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ నిధుల సమీకరణ తర్వాత దశల వారీగా పనులు చేపట్టాలని యోచిస్తోంది.

# ప్రాణం పోతున్నా ప్రయాణికులను కాపాడాడు.. బస్సు నడుపుతూ కుప్పకూలిన ఆర్టీసీ డ్రైవర్..!

అమరావతి :ఏపీఎస్ఆర్టీసీ డ్రైవర్ చివరి శ్వాస వరకు బాధ్యతగా వ్యవహరించాడు. విజయవాడ-1 డిపోకు చెందిన డ్రైవర్ ఛాతీలో తీవ్రమైన నొప్పి ఉన్నప్పటికీ.. 19 మంది ప్రయాణికులకు ప్రమాదం జరగకుండా చూసుకున్నాడు. బస్సును మెయిన్ రోడ్డు నుంచి సర్వీస్ రోడ్డు పక్కన నిలిపివేశాడు. అనంతరం గుండెపోటుతో మృతి చెందాడు. తమను కాపాడిన డ్రైవర్?ను ప్రయాణికులు బరువెక్కిన హృదయంతో గుర్తుచేసుకుంటున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్?లో జరిగిన ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.చివరి శ్వాస వరకు తన బాధ్యతను నిర్వర్తించాడు ఓ ఆర్టీసీ డ్రైవర్. తాను ఇబ్బంది పడుతున్నా.. 19 మంది ప్రయాణికులకు ప్రమాదం జరగకుండా కాపాడాడు. ప్రయాణికులు సురక్షితంగా గమ్యం చేరేలా బస్సును ఓ పక్కకు నిలిపివేశాడు. ప్రయాణికులు వెంటనే అప్రమత్తమై ఆసుపత్రికి తరలించినా ఫలితం లేకపోయింది. దీంతో తమను రక్షించి ప్రాణాలు వదిలిన ఆర్టీసీ డ్రైవర్?ను తలచుకుని.. ప్రయాణికుల గుండె బరువెక్కింది. ఈ హృదయవిదారక ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్?లో జరిగింది. ఆ వివరాలు..విజయవాడ తాడిగడప వసంత్?నగర్? కట్టకు చెందిన కట్టవరపు నాగురాజు (40).. విజయవాడ--1 డిపోలో డ్రైవర్?గా పనిచేస్తున్నాడు. ఆదివారం (జనవరి 25) రాత్రి విజయవాడ నుంచి గరుడ బస్సులో (ఏపీ16జడ్? 0323) ప్రయాణికులతో బయలుదేరి సోమవారం (జనవరి 26) ఉదయం హైదరాబాద్? చేరుకున్నాడు. అనంతరం హైదరాబాద్ నుంచి బస్సు బయలుదేరింది. ఈ క్రమంలో నగర శివారులోని అబ్దుల్లాపుర్?మెట్?కు చేరుకోగానే నాగరాజు ఛాతీలో నొప్పి మొదలైంది. దీంతో అక్కడే బస్సు ఆపి మెడికల్ షాపులో మందులు కొని వేసుకున్నాడు.బస్సు చౌటుప్పల్??కు చేరుకోగానే నాగరాజుకు ఛాతిలో నొప్పి తీవ్రమైంది. వెంటనే అప్రమత్తమై బాధ్యతగా వ్యవహరించి.. బస్సును సురక్షితంగా మెయిన్ రోడ్ నుంచి సర్వీస్? రోడ్డుకు తీసుకువచ్చి పక్కన నిలిపివేశారు. అనంతరం నాగరాజు డ్రైవింగ్? సీటులోనే కుప్పకూలాడు. వెంటనే స్పందించిన ప్రయాణికులు ఆటోలో అతడిని ఓ ప్రైవేట్? ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు లేకపోవడంతో.. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. వైద్యులు పరీక్షించి మృతి చెందినట్టుగా నిర్ధరించారు.కాగా, బస్సు ఆపిన తర్వాత వేరే బస్సులో వెళ్లాలని ప్రయాణికులకు డ్రైవర్ సూచించాడని.. బస్సు నంబర్ వంటి వివరాలు స్వయంగా చెప్పినట్లు సమాచారం. అనంతరం ప్రయాణికులను ఇతర బస్సుల్లో వారి గమ్యస్థానాలకు చేర్చారు అధికారులు. నాగరాజుకు భార్య, కొడుకు,



కూతురు ఉంది. అయితే మొదటి సారి నొప్పి వచ్చినప్పుడే చికిత్స తీసుకుంటే ప్రాణాలు దక్కేవని వైద్యులు చెబుతున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న చౌటుప్పల్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.గతంలో తెలంగాణ ఆర్టీసీకి చెందిన ఓ బస్సు డ్రైవర్?కు కూడా ఇలాగే జరిగింది. 45 మంది ప్రయాణికులను కాపాడి తాను మృత్యు ఒడికి చేరుకున్నాడు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నుంచి ఆర్టీసీ బస్సు హైదరాబాద్ వస్తోంది. ఈ క్రమంలో డ్రైవర్ ఠాకూర్ రమేష్ సింగ్?కు బస్సు రన్నింగ్?లోనే ఛాతీలో నొప్పిగా ఉందని ప్రయాణికులకు చెప్పాడు. అనంతరం సురక్షితంగా బస్సును రోడ్డు పక్కకు నిలిపేశాడు. వెంటనే 108 అంబులెన్స్??లో ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేసినా.. రమేష్ సింగ్ ప్రాణాలు కోల్పోయాడు.

# Hydro-Politics in Boil: India Wields Water as Weapon After Pahalgam Massacre

When Ismail Serageldin, then Vice President of the World Bank, warned in 1995 that "the wars of the next century will be fought over water," few took him seriously. Today, that foresight reverberates across the fault lines of Asia's geopolitical map.As glaciers shrink, river flows diminish, and populations swell, water is no longer a shared life source — it has become a potent geopolitical lever.Former UN Secretary — General Boutros Boutros — Ghali too had warned that water, especially in arid, densely populated regions, could spark future conflicts.This warning is materialising in South Asia, where India, Pakistan, and China — three nuclear powers — are tangled in an uneasy hydrological balance. What was once theoretical is now dangerously real.China's infrastructural build-up along the Brahmaputra, India's tougher stance on the Indus Waters Treaty (IWT) — especially after the Pahalgam carnage — and Pakistan's worsening drought fears are all interwoven in a complex new theatre of hydro-politics. As diplomacy erodes and climate extremes escalate, Asia's river systems may well become tomorrow's battlegrounds.

The Pahalgam Massacre

The gruesome terror attack in Baisaran meadows near Pahalgam on April 22, 2025 — where 26 Indian tourists and one Nepali national were gunned down by Islamist extremists — has deeply unsettled India and shaken the very foundations of South Asia's oldest water-sharing pact: the Indus Waters Treaty of 1960.India's subsequent decision to suspend its operational commitments under the IWT marks a sharp departure from its long-held water diplomacy ethos — where rivers once symbolised cooperation, they now represent coercion.Though framed as a temporary measure, India's move is already yielding disruptive consequences across Pakistan's farming belt, dependent as it is on the Indus system.By halting hydrological data sharing and beginning regulatory moves to prioritise its water rights, India has pushed Pakistan toward an impending agricultural disaster and a humanitarian dilemma.

Pakistan's Fields Are Run Dry

India's withdrawal from routine data sharing and its upstream recalibrations have left Pakistan's breadbasket provinces — Punjab and Sindh — grappling with acute water stress just as their Kharif sowing period begins.

Agrarian Distress

According to Pakistan's Ministry of National Food Security, the Kharif cycle (April-July) contributes roughly 65 per cent of total crop yield annually, and over 85 per cent of it is irrigation — dependent via Indus canals. In Punjab, which supplies over 70 per cent of Pakistan's wheat and half of its sugarcane, planting of water-intensive crops like rice and cotton is already lagging by nearly a month. In Sindh, where cotton, sugarcane, and paddy dominate, the Indus River System Authority (IRSA) estimates a 30 per cent drop in canal water flow. Remote sensing and NDVI (Normalised Difference Vegetation Index) analysis from early May show a 14 per cent drop in vegetation density versus last year's average.Farmers from regions such as Okara, Multan, Bahawalpur, Jacobabad, and Larkana are holding street protests, citing failing crops, shrivelling seedlings, and vanishing groundwater tables as tube wells run dry without river seepage.

India's TacticsNew Delhi hasn't completely choked the river flows — an act that would violate the IWT and risk global condemnation. Instead, it is exercising its treaty — sanctioned rights with strategic precision.

Long-term Blueprint

The Ministry of Jal Shakti and the Central Water Commission are pursuing a multi-pronged plan: construction of seven mini hydropower projects (adding up to 1,800 MW) on the Chenab and Jhelum; expansion of irrigation in Jammu & Kashmir and Punjab; real-time satellite surveillance to ensure no surplus flow enters Pakistan during low-flow months. A senior official confided, "Water is now a pillar of our national security calculus."Steps already taken | India has stopped sharing real-time river data and flood alerts — a move that has left Pakistan's National Disaster Management Authority (NDMA) operating in the dark during monsoon months.Historically, India's telemetry inputs were responsible for nearly 90 per cent of Pakistan's flood warnings.

Reservoir action

The pace of filling reservoirs like Tulbul (Jhelum), Baglihar, and Ratle (Chenab) has been accelerated, causing delays of 15-20 days in downstream flow.Diverting flow | Projects like Shahpur-Kandi on the Ravi and the Ujh multipurpose project have seen renewed momentum. These aim to store water previously flowing into Pakistan, allowing India to finally utilise its entitled 3.6 million acre-feet (MAF) that often went untapped.

A New Water Doctrine Emerges

India's recalibration signals a break from its earlier posture of moral restraint. The new policy is predicated on conditional reciprocity: that continued cross-border terrorism will be met with escalating economic and ecological costs.This is not without precedent. After the 2016 Uri attack, India considered revisiting the treaty. Following the 2019 Pulwama bombing, it initiated a water diversion on the Ravi. But the post-Pahalgam suspension of the IWT represents the most decisive stance yet — clearly articulating that terrorism and treaty sanctity cannot run on parallel tracks.

Collaboration to Confrontation

The Indus Waters Treaty, brokered in 1960 with World Bank mediation, allocated 80 per cent of the total river waters (Indus, Chenab, Jhelum) to Pakistan and the remaining 20 per cent (Ravi, Beas, Sutlej) to India.India retained restricted, non-consumptive rights over the Western Rivers, mainly for hydropower, irrigation, and navigation. Traditionally, New Delhi chose under-utilisation to avoid regional escalation.But patience has worn thin. Years of terror attacks traced to Pakistan-based outfits have forced a rethink.The freeze in water cooperation — especially real-time data sharing and advance flood warnings — is not just administrative friction; it marks a structural shift. India's approach has turned kinetic: the battle is no longer verbal, but hydraulic.

Water Wars on the Horizon?

Through a calculated manipulation of the Indus flow, India has touched Pakistan's most vulnerable nerve — its water-reliant agrarian economy, already fragile under political and economic stress. This pressure tactic highlights not only Pakistan's food and water insecurity but also the unsustainable costs of sponsoring cross-border terrorism.If Islamabad does not reassess its approach to

# A Quiet Revolution in Indian Politics

The Modi Government's announcement of the 2027 Census date has set the stage for a transformative political shift: The implementation of the long-awaited 33 per cent reservation for women in 2029 electionsThe Modi Government's recent announcement of the Census date as March 2027, before the implementation of a 33 per cent quota for women in Parliament and State legislatures in 2029 polls, has been welcomed by women. This is not just a step but a monumental leap for women's empowerment and gender justice — a cause that women have long championed.The introduction of a women's quota in legislatures, preceded by a Census and delimitation, is a significant milestone that must come sooner than later. This process is closely tied to the concepts of delimitation and the Census. Delimitation will follow the Census, followed by the implementation of the one-third quota for women.Why is this topic coming up now, considering that the 2029 elections are still some time away? It seems that the Bharatiya Janata Party (BJP) aims to keep this issue in the spotlight to attract women voters in the interim.All political parties are making efforts to court women voters in the upcoming elections, whether for the Lok Sabha or state assemblies. State assembly elections, such as those in Bihar, are scheduled for later this year, with more set to occur next year. The Congress party and other Opposition parties have been criticising the Modi government for the delay in conducting the national Census.Two




key issues need to be addressed before the Government can implement the women's quota: Census and delimitation. Both are sensitive issues. Once the data from the Census is available, Parliament will need to pass a Delimitation Act to establish a commission for overseeing the redrawing of constituency boundaries. Women's empowerment is a long-standing effort to provide one-third reservation for women. This goal has been on the agenda of previous Governments. However, the Modi Government successfully passed the law in 2023, with implementation scheduled for 2029. Historically, despite facing Opposition from parties such as the Samajwadi Party and the Rashtriya Janata Dal (RJD), the bill was passed in both houses of Parliament in 2023.Many male representatives expressed concerns about possibly losing their seats due to the redistribution, which favoured women. Nevertheless, the Government pushed the bill through, and members adhered to the party whip. The nationwide Census, scheduled for March 2027, will include caste enumeration for the first time, and the results will significantly influence the delimitation process. Delimitation is not just a technicality but a crucial process as it redraws the boundaries of parliamentary and assembly constituencies, particularly when the population has increased more than five times since Independence. The anticipation and uncertainty surrounding this process are palpable.Most politicians are closely monitoring how these constituencies will be redrawn. Delimitation can create more constituencies based on the latest Census data. Media reports say that it could increase the number of Lok Sabha seats from 543 to 888 and the number of Rajya Sabha seats from 250 to 384, according to a Government response to the Supreme Court. This increase could lead to a more representative and diverse Parliament. Envisaging this, the new Parliament building has adequate seating capacity to accommodate the increased number of members. While central states such as Bihar, Madhya Pradesh, and Rajasthan could gain approximately 31 seats, southern states like Tamil Nadu, Andhra Pradesh, and Kerala might lose around 26 seats.Currently, the Lok Sabha's representation is based on population figures from the 1971 Census. The delimitation of seats was frozen in 1976 and again in 2001 to promote family planning, and this freeze will remain in effect until after the first Census post-2026.Southern states are concerned that reliance solely on population figures may not accurately reflect their representation, as they have successfully controlled population growth. They worry about getting fewer seats compared to northern states. Tamil Nadu Chief Minister MK Stalin stated on X, "The Indian Constitution mandates delimitation after the first Census post-2026. The BJP's delay of the Census to 2027 reveals their intention to reduce Tamil Nadu's parliamentary representation. We need clear answers from the Union Government." Home Minister Amit Shah has assured that southern states will not lose any seats on a pro-rata basis. These changes could not only alter the numbers but also shake the existing power base. Political dynasties, particularly in some northern states, which are deeply rooted, could lose their traditional seats of power. Political parties may need to reassess their strategies.The women's quota may quietly usher in one of the most significant political realignments in decades — challenging not only regional balance but also entrenched power hierarchies. Ultimately, the women's quota could become a game changer if it parallels the earlier initiative that empowered women's sarpanches through a bill in 1992. That effort was so successful that today, there are 1.45 million women sarpanches. The success of the present initiative largely depends on women's commitment to entering politics.

# The Unseen hands that build our world

On May 1, Workers' Day, we do more than mark a date — we remember a revolution born from blisters, built on dignity, and carried forward by the unbreakable spirit of those whose work shapes our lives, yet whose names we rarely know She wakes not to an alarm but to the first strike of a hammer. There is no day, no night — just an endless chain of work that begins before sunrise and continues after dark. The hands that bear blisters are the ones that strengthen the nation's foundation. The sweat that falls to the ground raises towering buildings. Yet, these hands have been given more space on floors than in the pages of history.They haven't been counted — they've been brought down, bent low. But May 1 is the day when the worker straightened their back and told the world: No more.This day is not just a date on the calendar but a symbol of the consciousness that unites voices crushed for centuries. It is the echo of the strength hidden in the sweat of labourers — a strength that can redirect rivers, split mountains, and, most importantly, transform society's mindset.A worker is not just a person but an idea. An idea that says labour is the foundation of creation. No uniform, no title, no rank — yet these are the most real people in the world. They may not have degrees to show, but every perfectly aligned brick is proof of their skill.They are the ones who build cities but often get lost on their edges. They are denied entry to malls, yet they are the ones who build them. Labour is not just working; it is an unwritten poem, composed in lines of blisters, sweat, and unseen exhaustion.It is a battle — a battle for existence, dignity, and identity that is repeatedly crushed by being called 'unskilled'. But the truth is, the most vital skills belong to those without whom the world would become a stalled machine.Imagine for a moment: if workers stopped working for a day, what would happen? Cities would halt, streets would empty, and the framework of our so — called modernity would crumble. Yet, how often do we salute their labour?Today's era is one of technology and innovation. We talk of Digital India, start-ups, and artificial intelligence, but do we forget that the engine of all this still runs on human effort? The delivery boy pedalling through scorching afternoons to bring your package — do we see the exhaustion hidden in his smile?The welder whose eyes, sparked by more than just metal, forge the future — do we honour their art? Labour is no longer confined to factories; it is the story of every person who lives not for a 'job' but for a passion, even if that passion is to feed their family. It is the story of the rickshaw puller who carries the weight of his family with the strength of his legs.It is the story of the domestic worker who weaves dreams for her children, even if shenever attended school. These people are the backbone of our society, yet how often do we dismiss them as mere 'workers'?The workers' fight is not just for wages or working hours but for the respect their labour deserves. They often fight alone — sometimes with their voices, sometimes with tears, and sometimes in silence.But when they stand together, they change history. That day in 1886, when workers in Chicago demanded an eight-hour workday, was not just an event — it was a spark that ignited labour movements worldwide.Even today, when workers take to the streets, their voice represents not just themselves but every person who stands against injustice. No law, no Government, and no policy is greater than their collective consciousness. Workers' Day is not just a red mark on the calendar — it is a warning to systems that believe labourers only follow orders. They also ask questions, and when they do, the world must answer.We need a society where labour is seen not as a class but as a value. Where honest work is not looked down upon. Where a child who says, "I want to be a worker like my father," is met with respect, not pity. This will only be possible when we view labour not just as a means of survival but as an art — a matter of pride.We must understand that workers don't just work — they shape dreams. They don't just build structures — they lay the foundation of society. May 1 will truly be a festival when, instead of spending the holiday in malls, we take a step for workers' rights. When we listen to their stories and give their voices a platform.This day also reminds us that workers are not just a tale of the past but the architects of the future. As we speak of the environment, sustainable development, and social justice, workers are at the heart of that change. Those who grow crops in fields, operate machines in factories, or clean our streets — they are the axis keeping our planet and society alive.


# Taiwan: Advancing health equity

Taiwan, with its world-leading National Health Insurance system and pioneering digital health innovations, stands as a model for equitable, accessible healthcare. Yet, it remains excluded from the WHO due to political barrierHealth is a fundamental human right and a universal value. Improved health results in greater well-being for the people and has ramifications for the survival and development of a country and even the world.At the 77th World Health Assembly, members adopted the World Health Organisation's (WHO) Fourteenth General Programme of Work for 2025–2028. The programme includes such strategic objectives as improving health service coverage and bolstering financial protections to ensure universal health coverage.WHO has called on all countries to take action on these issues. As concerns universal health coverage, Taiwan launched the National Health Insurance (NHI) system in 1995. The scheme, which brought together already existing occupational insurance schemes, has reached its 30th year and now covers 99.9 per cent of the population.The NHI system provides equitable, accessible, and efficient healthcare to all people in Taiwan. It is also an important pillar and guarantor of Taiwan's social stability as well as people's health and safety. It has, moreover, become a global benchmark for achieving universal health coverage. In an annual survey carried out by Numbeo, Taiwan has been ranked first in the Health Care Index category for seven consecutive years.The NHI operates on a pay-as-you-go, self-sustaining model capable of addressing the financial challenges posed by an ageing population and rising healthcare costs. By reforming premium rates and adding additional funding sources, such as the tobacco health




and welfare surcharge, the system is on a sound, sustainable footing.To promote the health of our people, President Lai Ching-te articulated a vision of a healthy Taiwan in 2024. This aims to ensure that people are healthy, the nation is strong, and the world is ready to embrace Taiwan. Remaining focused on people, families, and communities, we are expanding health promotion operations and preventive healthcare. Moreover, we are implementing a family physician plan, offering comprehensive care to patients with chronic diseases, and utilising telemedicine to improve healthcare accessibility in rural areas. By promoting integrated long-term care, palliative care, and ageing in place, we ensure holistic, lifelong, and dignified care for all people, realising health equity. In 2021, WHO released the Global Strategy on Digital Health for 2020–2025.Under this plan, the global health body is seeking the development and adoption of person-centric digital health solutions to prevent, detect, and respond to infectious diseases. It also oversees the development of infrastructure and applications to use health data to promote health and well-being. Taiwan continues to utilise its prowess in information and communications technology to build effective, high-ROI health systems and services.The NHI cloud facilitates the more efficient exchange of medical records, while the adoption of international standards such as Fast Healthcare Interoperability Resources enhances international medical data sharing. Additionally, the incorporation of AI-assisted technologies is advancing the development of smart healthcare.The introduction of a virtual health insurance card and the My Health Bank app, which enables real-time management of personal health data, empowers people to make health-enabling choices. In 2008, Taiwan introduced the Health Technology Assessment to facilitate evidence — based policymaking. It also accelerated the inclusion of new treatments under the NHI system. For example, in 2023, gene and cell therapies were covered for the first time, marking a new era for precision medicine and offering patients enhanced treatment options. Taiwan also continues to leverage innovative technologies to improve the working environment for the medical workforce and to bolster the overall quality of medical service.What's more, despite facing political challenges, Taiwan has continuously participated in international health affairs and has been dedicated to supporting the global health system. During the COVID-19 pandemic, Taiwan played a crucial role in sharing supplies, strategies, and experiences, and proved to be a reliable partner of countries worldwide. Separately, Taiwan's success story in implementing universal health coverage offers valuable lessons for countries worldwide. As we continue to share our experiences in universal coverage, financial management, and digital health, we hope to facilitate other nations in reaching WHO's goal of universal health coverage.In this rapidly changing era, health challenges transcend borders, and global cooperation has become essential to addressing various health crises. However, Taiwan has been prevented from participating in WHO — the foremost global health cooperation body — due to China's continued distortion of United Nations General Assembly Resolution 2758 and World Health Assembly Resolution 25.1. Neither of these resolutions mentions Taiwan or declares that Taiwan is part of the People's Republic of China.Therefore, these resolutions have no power to confer upon the PRC any right to represent Taiwan in WHO. In light of this, and to uphold the core UN values of inclusiveness and universality, we urge WHO and all relevant parties to recognise Taiwan's considerable contributions to global public health and the human right to health.WHO must adopt a more open-minded approach and demonstrate flexibility, adhering to the principles of professionalism and inclusivity. Taiwan should be included, as a matter of pragmatism, in the World Health Assembly and all WHO meetings, activities, and mechanisms, particularly those concerned with the WHO pandemic agreement.Taiwan earnestly hopes to work with the international community to create a future of borderless healthcare that realises the fundamental human right to health stipulated in the WHO Constitution and the vision of leaving no one behind espoused in the United Nations Sustainable Development Goals.

RNI : APBIL/2023/86665
రాయల్ జర్నలిజం
నిజానికి రాయల్ స్వరం
ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNALISM







# రవితేజ 'ఇరుముడి'.. ఫస్ట్ లుక్ కి అదిరిపోయే రెస్పాన్స్




టాలీవుడ్ మాస్ మహారాజా రవితేజ తన ఫ్యాన్స్‌కు అదిరిపోయే సర్ ప్రైజ్ ఇచ్చారు. వరుస సినిమాలతో స్పీడ్ పెంచే రవితేజ.. ఈసారి ఒక కంప్లీట్ డిఫరెంట్ జోనర్‌తో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమయ్యారు. రవితేజ 77వ సినిమా అనౌన్స్‌మెంట్ నుంచి పోస్టర్ రిలీజ్ వరకు ప్రతిదీ సోషల్ మీడియాలో ఆసక్తిని కలిగిస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై వస్తున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్ చుట్టూ ఇప్పుడు టాలీవుడ్‌లో గట్టి చర్చ నడుస్తోంది.రిపబ్లిక్ డే సందర్భంగా విడుదలైన ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌కు ఆడియన్స్ నుంచి అదిరిపోయే రెస్పాన్స్ వస్తోంది. ఈ చిత్రానికి 'ఇరుముడి' అనే పవర్ ఫుల్ టైటిల్‌ను ఫిక్స్ చేశారు. పోస్టర్‌లో రవితేజ నల్లని దుస్తుల్లో, మెడలో మాల వేసుకుని అయ్యప్ప స్వామి భక్తుడిగా కనిపిస్తుండటం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఇలాంటి భక్తితో కూడిన డ్రామాలో రవితేజను చూడటం ఫ్యాన్స్‌కు ఒక సరికొత్త అనుభూతిని ఇస్తోంది. పోస్టర్ రిలీజ్ అయిన కొద్దిసేపటికే ఈ లుక్ నెట్టింట వైరల్‌గా మారింది.దర్శకుడు శివ నిర్వాణ ఈ సినిమా కోసం ఒక బలమైన కథను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఎమోషన్స్ పండించడంలో దిట్ట అయిన శివ నిర్వాణ.. రవితేజ బాడీ లాంగ్వేజ్‌కు తగ్గట్టుగా ఈ 'ఇరుముడి' కథను డిజైన్ చేశారు. ఈ పోస్టర్‌లో రవితేజ ఒక చిన్న పాపను ఎత్తుకుని కనిపిస్తుండటం, చుట్టూ తోటి స్వాములు ఉండటం చూస్తుంటే.. కథలో అయ్యప్ప స్వామి దీక్షకు సంబంధించిన ఒక ఆసక్తికరమైన నేపథ్యం ఉందని అర్థమవుతోంది. సాధారణ మాస్ సినిమాలకు భిన్నంగా రవితేజ ఏదో కొత్తగా ట్రై చేస్తున్నారనే ఫీలింగ్ ఆడియన్స్‌లో బలంగా కలిగింది.ఈ సినిమాకు సంబంధించిన టెక్నికల్ టీమ్ కూడా చాలా స్ట్రాంగ్‌గా కనిపిస్తోంది. గతేడాది వరుస హిట్లతో దూసుకుపోతున్న జి.వి. ప్రకాష్ కుమార్ ఈ మూవీకి సంగీతాన్ని అందిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ సైలెంట్‌గా ప్రారంభమై మొదటి షెడ్యూల్‌ను కూడా పూర్తి చేసుకున్నట్లు సమాచారం. రవితేజ కెరీర్‌లో ఇదొక టాప్ హిట్ గా నిలుస్తుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. క్వాలిటీ విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ అవ్వకుండా మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.నేటి జనరేషన్ ఆడియన్స్ ఎప్పుడూ ఇలాంటి కొత్తదనంతో కూడిన రియలిస్టిక్ కథల కోసం వెయిట్ చేస్తుంటారు. రవితేజ నుంచి వస్తున్న ఈ డిఫరెంట్ అటెంప్ట్ కచ్చితంగా బాక్సాఫీస్ వద్ద మేజిక్ క్రియేట్ చేస్తుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. కేవలం ఒక పోస్టర్‌తోనే సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పీక్స్‌కు తీసుకెళ్లడంలో టీమ్ సక్సెస్ అయ్యింది. రవితేజ తన కెరీర్‌లో ఇంతవరకు టచ్ చేయని ఈ కొత్త రూట్ అందరినీ ఆకట్టుకుంటోంది. ఈ ఏడాది చివరలో ఈ సినిమా థియేటర్లలోకి వచ్చే అవకాశం ఉంది. మరి ఈ ప్రయోగం రవితేజకు ఎలాంటి సక్సెస్‌ను తెచ్చిపెడుతుందో చూడాలి.

# గాంధీ టాక్స్ ట్రైలర్.. మాటల్లేవ్ మాట్లాడుకోవడాల్లేవ్..!



సినిమాను ఎంత కొత్తగా తీస్తే ఇప్పటి ప్రేక్షకులు అంత ఎక్కువ ఆదరిస్తున్నారు. అందుకే సినీ మేకర్స్, క్రియేటర్స్ కూడా ఒక సినిమాను ఎంత కొత్తగా తీయాలి అన్న దాని మీద ఫోకస్ చేస్తున్నారు. కోట్ల కొద్దీ బడ్జెట్ పెట్టి సినిమా తీసినా అందులో ఎలాంటి కొత్తదనం లేకపోతే ఆడియన్స్ దాన్ని తిప్పికొడతారు. లిమిటెడ్ బడ్జెట్ తో తీసినా కొత్త పాయింట్ తో ప్రేక్షకులను మెప్పించగలిగితే చాలు దాన్ని వాళ్లు భుజాన వేసుకుని సక్సెస్ చేస్తారు. ఐతే ఈ లాజిక్ మాక్సిమం చాలా సినిమాలకు వర్క్ అవుట్ అయ్యింది.. అవుతుంది. ఏవో ఒకటి అర మిస్ ఫైర్ అవుతాయి.ఐతే ప్రేక్షకులకు ఒక కొత్త సినిమాటిక్ ఎక్స్ పెరిమెంట్ అందించాలని డైరెక్టర్ కిషోర్ పండురంగ్ బెలెకర్ చేస్తున్న ప్రయత్నమే గాంధీ టాక్స్. విజయ్ సేతుపతి, అదితి రావు హైదరి, అరవింద సామితో పాటు మరికొంతమంది ముఖ్య తారాగణంతో వస్తున్న ఈ సినిమా ట్రైలర్ లేటెస్ట్ గా రిలీజైంది. గాంధీ టాక్స్ అంటే కరెన్సీ నోటు మీద ఉన్న గాంధీ మాట్లాడటం అనే అర్థం ఉన్నా భావాలకు భాష కాదు కాదు అసలు మాటలే అవసరం లేదు అన్నట్టుగా సినిమా మూకీగా తీస్తున్నారు.గాంధీ టాక్స్ సినిమా రిలీజైన ట్రైలర్ చూస్తే తెర మీద నటీనటుల అభినయానికి మ్యూజిక్ డైరెక్టర్ ఏ.ఆర్ రెహమాన్ సంగీతం. అవే మాటలు అనిపించేలా చేశారు. రెహమాన్ కి ఆఫ్టర్ లాంగ్ టైం ఒక మంచి వర్క్ ఇచ్చే ప్రాజెక్ట్ ఇది అయ్యిందని చెప్పొచ్చు. అనుకున్నట్టుగానే ట్రైలర్ లో రెహమాన్ మ్యూజిక్ నెక్స్ట్ లెవెల్ ఉంది. గాంధీ టాక్స్ కేవలం సినిమా ట్రైలర్ లోనే ఇలా మూకీ సినిమా చూపిస్తారా లేదా సినిమా అంతా ఇంతేనా అన్నది తెలియాల్సి ఉంది.ఏది ఏమైనా విజయ్ సేతుపతి నుంచి వస్తున్న మరో ఇంట్రెస్టింగ్ సినిమాగా గాంధీ టాక్స్ వస్తుంది. ఈ సినిమాలో విజయ్ సేతుపతి, అరవింద్ సామి యాక్టింగ్ ఆకట్టుకునేలా ఉంది. రెహమాన్ మ్యూజిక్ మేజర్ హైలెట్ అవ్వనున్న ఈ మూవీని జనవరి 30న రిలీజ్ ప్లాన్ చేశారు. తప్పకుండా విజయ్ సేతుపతి ఫ్యాన్స్ కి ఈ సినిమా సంథింగ్ స్పెషల్ వైబ్ ఇస్తుందని చెప్పొచ్చు. ఈ ట్రైలర్ చూడగానే ఎప్పుడో 3 దశాబ్దాల క్రితం మన తెలుగు దర్శకుడు సింగీతం శ్రీనివాస్ రావు చేసిన పుష్పక విమానం గుర్తుకొస్తుంది. గాంధీ టాక్స్ ఈ సైలెంట్ ట్రైలర్ చాలా పెద్ద సంచలనమే సృష్టించేలా ఉంది. ట్రైలర్ లానే సినిమా కూడా అంతే పెద్ద సెన్సేషన్ అవుతుందా లేదా అన్నది చూడాలి.రెగ్యులర్ సినిమాలకు భిన్నంగా ఒక డిఫరెంట్ అటెంప్ట్ తో ఈ సినిమా వస్తుంది. చూస్తుంటే విజయ్ సేతుపతి మహారాజా తర్వాత మరో సినిమా ఆ రేంజ్ సూపర్ హిట్ ఇచ్చేలా ఉంది.

# నిఖిల్ 'స్వయంభు' బ్లాస్టింగ్ కి రెడీ..!





కార్తికేయ 2 తో పాన్ ఇండియా హిట్ అందుకున్న నిఖిల్ సిద్ధార్థ్ ఆ సినిమా తర్వాత తను చేస్తున్న రెండు భారీ సినిమాల అనౌన్స్ మెంట్ తో హైప్ తెప్పించాడు. అందులో ఒకటి చరణ్ నిర్మాణంలో ది ఇండియా హౌజ్ కాగా మరోటి స్వయంభు. పిరియాడికల్ బ్యాక్ డ్రాప్ తో తెరకెక్కుతున్న ఫిక్షనల్ స్టోరీ స్వయంభు. ఈ సినిమాను భరత్ కృష్ణమాచార్య డైరెక్ట్ చేస్తున్నారు. సినిమా అనౌన్స్ చేసి చాలా రోజులు అవుతున్నా ఇప్పటివరకు ఎలాంటి అప్డేట్ ఇవ్వలేదు. ఐతే రీసెంట్ గా నిఖిల్ అండ్ టీం సినిమా మేకింగ్ వీడియోతో సర్ ప్రైజ్ చేశారు.ఆ వీడియో తర్వాత స్వయంభు సినిమాపై ఇంకాస్త ఇంట్రెస్ట్ పెరిగింది. స్వయంభు సినిమాలో నిఖిల్ సరసన సంయుక్త మీనన్ హీరోయిన్ గా నటిస్తుంది. నభా నటేష్ కూడా మరో హీరోయిన్ గా చేస్తుంది. నిఖిల్ స్వయంభు సినిమా రిలీజ్ విషయంలో కాస్త కన్ ఫ్యూజన్ ఏర్పడింది. ముందు ఈ సినిమాను ఫిబ్రవరి 13న రిలీజ్ ఫిక్స్ చేశారు. ఐతే ఇప్పుడు ఆ డేట్ ని మార్చినట్టు తెలుస్తుంది.స్వయంభు సినిమా ఫిబ్రవరి నుంచి ఏప్రిల్ కి షిఫ్ట్ అయినట్టు తెలుస్తుంది. ఫిబ్రవరి 13న పోటీలో చాలా సినిమాలు ఉండటం వల్ల సినిమాకు సోలో రిలీజ్ ఉంటే బాగుంటుంది అనే ఉద్దేశ్యంతో ఫిబ్రవరి 13న రావాల్సిన స్వయంభు సినిమాను ఏప్రిల్ 10కి వాయిదా వేశారు. సమ్మర్ లో స్టార్ సినిమాల మధ్య నిఖిల్ స్వయంభు సందడి చేయబోతుంది.ఆల్రెడీ మార్చి మంత్ మిడిల్ నుంచి సినిమాల హంగామా ఉండబోతుంది ఏప్రిల్ 10న నిఖిల్ స్వయంభుతో దాన్ని మరింత కొనసాగించాలని ఫిక్స్ అయ్యారు. నిఖిల్ స్వయంభు సినిమాలో నిఖిల్ లుక్స్ ఇంకా స్టోరీ, స్క్రీన్ ప్లే అన్నీ కూడా ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేసేలా ఉన్నాయి. నిఖిల్ స్వయంభు సినిమాను అతని కెరీర్ లోనే భారీ బడ్జెట్ తో వస్తుంది. ఈ సినిమాతో పాటు ది ఇండియా హౌస్ సినిమా కూడా సంథింగ్ స్పెషల్ గా రాబోతుంది. ఏప్రిల్ 10న నిఖిల్ స్వయంభు బ్లాస్టింగ్ సౌండ్ ఎలా ఉంటుందో చూడాలంటే ఆ డేట్ దాకా వెయిట్ చేయాల్సిందే.స్వయంభు సినిమా వీడియో చూస్తే ఈసారి నిఖిల్ మరింత పకడ్బందీ ప్లానింగ్ తో అదిరిపోయే కథతో వస్తున్నాడని అనిపిస్తుంది. సినిమా నుంచి ప్రమోషనల్ కంటెంట్ రిలీజ్ ప్లానింగ్ ఇంకా నేషనల్ లెవెల్ లో సినిమా ప్రమోషన్స్ ని కూడా వెరైటీగా ప్లాన్ చేస్తున్నారని తెలుస్తుంది. కార్తికేయ 2 తర్వాత నిఖిల్ నుంచి వస్తున్న భారీ సినిమా అవ్వడంతో స్వయంభు మీద బీ టౌన్ ఆడియన్స్ కూడా మంచి అంచనాలతో ఉన్నారు.

# రజినీ 'కూలీ'.. లోకేష్ ఇలాంటి స్టేట్మెంట్ ఏంటి?



కోలీవుడ్ సూపర్ స్టార్ రజినీకాంత్ లీడ్ రోల్ లో స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ కూలీ మూవీని తెరకెక్కించిన విషయం తెలిసిందే. భారీ అంచనాల మధ్య విడుదలైన ఆ సినిమా.. మూవీ లవర్స్ ను అనుకున్న స్థాయిలో మెప్పించలేకపోయింది. బాక్సాఫీస్ వద్ద వసూళ్లు భారీగా రాబట్టినా.. రెస్పాన్స్ మాత్రం మిక్స్ డ్ గానే అందుకుంది. దీంతో లోకేష్ పై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి.అప్పటి వరకు వివిధ సినిమాలతో సూపర్ క్రేజ్ సంపాదించుకున్న లోకేష్.. కూలీ మూవీతో మాత్రం ట్రోలింగ్ ను ఎదుర్కొన్నారు. దీంతో ఆ సినిమాపై కొన్ని నెలల వరకు రెస్పాండ్ అవ్వలేదు. రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన లోకేష్.. తప్పులు సరిదిద్దుకుంటానని తెలిపారు. రజినీ కాంత్ కోసం థియేటర్స్ కు సినిమా చూసేందుకు వచ్చారని కూడా వ్యాఖ్యానించారు.కానీ ఇప్పుడు మరో ఇంటర్వ్యూలో కూలీ మూవీపై లోకేష్ కనగరాజ్ చేసిన కామెంట్స్.. హాట్ టాపిక్ గా మారాయి. థియేటర్స్ లో కూలీ మూవీ.. 35 రోజుల రన్ తో కొనసాగిందని చెప్పారు. సినిమాను నిర్మించిన సన్ పిక్చర్స్ సంస్థ.. తమ కూలీ ప్రాజెక్టు ప్రాఫిట్స్ అందుకున్న మూవీగా ధ్రువీకరించిందని చెప్పారు. నెగిటివ్ టాక్ వచ్చినప్పటికీ.. బాక్సాఫీస్ వద్ద సినిమా భారీ వసూళ్లు సంపాదించిందని అన్నారు.ముఖ్యంగా సెన్సార్ రివైజింగ్ కమిటీ ఙ/ం సర్టిఫికెట్ ఇవ్వడానికి 35 కట్స్ అడిగిందని లోకేష్ కనగరాజ్ తెలిపారు. కానీ ఏ సర్టిఫికెట్ ఇవ్వడం వల్లే తాము ఏకంగా 60 కోట్ల మేర నష్టపోయామని చెప్పారు. సినిమాలోని యాక్షన్ సీక్వెన్స్, హింస కారణంగా సెన్సార్ బోర్డు ఆ నిర్ణయం తీసుకుందని, దీనివల్ల ఫ్యామిలీ ఆడియన్స్ థియేటర్లకు రావడానికి వెనుకాడారని తెలుస్తోందని అన్నారు.ఏదేమైనా కూలీ కమర్షియల్ మూవీ అని, 500 కోట్లు వసూలు చేసిన సినిమాపై ఇప్పుడు విమర్శలకు సమాధానం చెప్పాల్సి ఉందని ఆయన అన్నారు. ప్రస్తుతం లోకేష్ కామెంట్స్ నెట్టింట ఫుల్ వైరల్ అవుతున్నాయి. వసూళ్ల విషయంపైనే ఆయన ఎక్కువ ఫోకస్ పెడుతున్నారా అంటూ అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కంటెంట్ కన్నా కలెక్షన్స్ పై ఆయన దృష్టి మళ్లిందా అంటూ అడుగుతున్నారు.ఒకప్పుడు అలా లేదని.. కానీ ఇప్పుడు అలా ఆలోచిస్తున్నట్లు ఉన్నారని కామెంట్లు పెడుతున్నారు. కూలీ మూవీ రిజల్ట్ ను ఒప్పుకునే కన్నా.. సినిమా కమర్షియల్ హిట్ అని చెప్పడం కరెక్ట్ కాదని అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి స్టేట్మెంట్స్ ఊహించలేదని అంటున్నారు. అయితే అప్ కమింగ్ మూవీస్ సినిమాలో అయినా కంటెంట్ పై ఫోకస్ పెట్టాలని సూచిస్తున్నారు. మొత్తానికి లోకేష్ కనగరాజ్ కామెంట్స్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.

# ఈ ఏడాది మిల్కీ బ్యూటీకి కలిసొచ్చేలా ఉందే!




మిల్కీ బ్యూటీ తమన్నా గత కొంతకాలంగా సరైన అవకాశం లభించక ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా స్పెషల్ సాంగ్ లు చేస్తూ వాటికే పరిమితం అయిపోతుందేమో అనే అనుమానాలు కూడా వ్యక్తం అయ్యేలా చేసింది .ఇక ఇప్పుడు తాజాగా తన రూట్ మార్చుకుంది ఈ ముద్దుగుమ్మ. అందులో భాగంగానే ఒక్కో అడుగు వేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటూ మళ్లీ తిరిగి తన పూర్వ వైభవాన్ని దక్కించుకునే ప్రయత్నాలు చేస్తోంది. అందులో భాగంగానే తాజాగా కోలీవుడ్ లో సుందర్ సి దర్శకత్వంలో విశాల్ హీరోగా వస్తున్న 'పురుషన్' అనే సినిమాలో హీరోయిన్ గా నటిస్తోంది. ఈ చిత్రాన్ని తెలుగులో 'మొగుడు' అంటూ రిలీజ్ చేయబోతున్నారు. ఈ సినిమా నుండి విడుదల చేసిన టీజర్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది.అయితే ఇప్పుడు సౌత్ లోనే కాకుండా నార్త్ లో కూడా ఏకంగా ఇద్దరు స్టార్ హీరోల చిత్రంలో అవకాశం దక్కించుకున్నట్లు సమాచారం. తాజాగా బాలీవుడ్ మీడియా కథనాల నుండి వెలువడుతున్న సమాచారం ప్రకారం.. ప్రముఖ బాలీవుడ్ స్టార్ హీరోలైన సంజయ్ దత్, అజయ్ దేవగన్ కాంబినేషన్లో వస్తున్న 'రేంజర్' అనే సినిమాలో తమన్నా అవకాశం దక్కించుకుంది. ఈ సినిమా పూర్తిస్థాయి యాక్షన్ ఎంటర్టైనర్ గా హై వోల్టేజ్ సన్నివేశాలతో ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు సమాచారం. ఈ చిత్రాన్ని దర్శకుడు లవ్ రంజన్ నిర్మిస్తున్నారు. తమన్న పాత్ర శక్తివంతంగా అటు నటనకు ప్రాధాన్యత ఉండే పాత్ర కావడంతో ఈ సినిమాపై అంచనాలు పెరుగుతున్నాయి.యాక్షన్ ఓరియంటెడ్ మూవీ గా వస్తున్న ఈ చిత్రంలో స్టార్ తారాగణం భాగమవుతుండడంతో రేంజర్ ఇప్పటికే అందరి దృష్టిని ఆకట్టుకుంది. మరి ఇలాంటిలో సినిమాలో అవకాశం దక్కించుకోవడంతో తమన్నా తిరిగి పూర్వ వైభవాన్ని అందుకుంటుందా అనే కామెంట్లు వ్యక్తం అవుతున్నాయి. ఒకప్పుడు స్టార్ హీరోయిన్గా ఇండస్ట్రీని ఒక ఊపు ఊపిన ఈమె.. ఇప్పుడు మళ్లీ ఆ స్టార్ స్టేటస్ కోసం తెగ ప్రయత్నాలు చేస్తోంది. మరి ఈ సినిమాతో తమన్నా తన పూర్వ వైభవాన్ని తిరిగి దక్కించుకుంటుందో లేదో చూడాలి.తమన్నా విషయానికి వస్తే.. 2005లో చాంద్ షా రోషన్ చెహ్రా సినిమా ద్వారా ఇండస్ట్రీకి పరిచయమైంది. అయితే ఈ సినిమా డిజాస్టర్ గా నిలిచింది. ఆ తర్వాత కొన్ని ఆల్బమ్ సాంగ్స్ లో కనిపించిన ఈమె.. 2006లో శ్రీ అనే సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. అదే ఏడాది కేడీ సినిమాతో తమిళ సినీ రంగంలోకి కూడా అడుగుపెట్టింది. 2007లో వచ్చిన హ్యాపీడేస్ చిత్రంతో తన కెరీర్ లో మళ్లీ వెనుతిరిగి చూసుకోలేదు.. అలా వరుసగా రామ్ చరణ్, అల్లు అర్జున్ , ప్రభాస్ , ఎన్టీఆర్ వంటి స్టార్ హీరోలతో జతకట్టి స్టార్ హీరోయిన్గా పేరు దక్కించుకుంది. అంతేకాదు ఒకానొక సమయంలో అత్యధిక రెమ్యూనరేషన్ తీసుకున్న హీరోయిన్గా కూడా గుర్తింపు దక్కించుకుంది. అయితే ఈ మధ్యకాలంలో స్పెషల్ సాంగ్ లలో అలరిస్తున్న తమన్న మళ్లీ హీరోయిన్గా ప్రేక్షకులను